విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 17 జులై 2025 | 8 పేజీలు

నగరాభివృద్ధికి కమ్యూనిస్టులే కీలకం

- ప్రజాపోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకుంటే తప్పేంటి...?
- బీజేపీ విధానాలను తిప్పికొడదాం
- మాధవ్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజా పోరాటయోధులు, కార్మిక హక్కుల కోసం పోరాడిన నేతల విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటే తప్పేంటనీ సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మండిపడ్డారు. భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి 24వ మహాసభలు నగరంలో అంగరంగ వైభవంగా బుధవారం ప్రారంభమయ్యాయి. తొలుత తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద సీఆర్ కాంస్య విగ్రహానికి నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, ఇరత నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం భారీ ప్రదర్శన చేపట్టారు. తుమ్మపల్లి కళాక్షేత్రం నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శనలో పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు వేలదిగా పాల్గొని ఎర్రజెండాలను చేతపట్టుకుని పార్టీ నినాదాలతో లెనిన్‌సెంటర్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా జి కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజానాట్యమండలి నాయకులు ఆలపించిన విప్లవ గేయాలు పలువురిని ఆలోచింపజేశాయి. బహిరంగ సభలో తొలుత పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ , జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ ప్రసంగించారు. అనంతరం దోనేపూడి శంకర్ మాట్లాడుతూ నాటి కమ్యూనిస్టు పాలనలో రష్యా నుంచి వివిధ మార్గాల ద్వారా లెనిన్ విగ్రహాన్ని తీసుకు వచ్చి నగర నడిబొడ్డున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంతోమంది విగ్రహాలను -మిగతా 2 లో ...

మంగళగిరిలో మరో 2 వేల మందికి

త్వరలో ఇళ్ల పట్టాలు

- ఇళ్లు లేని పేదలకు టిడ్కో ఇళ్లకు ప్రణాళికలు
- మహానాడు రిటైనింగ్ వాల్‌తో పాటు పార్కు నిర్మాణం
- త్వరలోనే సమీకృత అండర్ గ్రౌండ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు
- మంత్రి నారా లోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న మరో 2 వేల మందికి ఆగస్టు నెలలో శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ -మిగతా 2 లో ...

2029 నాటికి శూన్య పేదరికం

లక్ష్యంగా పీ4

మార్గదర్శులుగా 2,557 మంది : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ దశ దిశను మార్చే లక్ష్యంతో స్వర్ణాంధ్ర 2047 దార్శనిక పత్రం ఆవిష్కృతమైందని.. ఈ విజన్‌కు సోపానాలు అయిన పది సూత్రాల్లో మొదటిది శూన్య పేదరికమని.. సమాజం నుంచి పేదరికాన్ని సమూలంగా దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని అమలుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి వివిధ పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రులు, అసోసియేషన్ల ప్రతినిధులతో పీ4 విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పీ4 విధానం విధివిధానాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా -మిగతా 2 లో ...

రౌడీషీటర్ చేతిలో ఇద్దరు హతం!

విజయవాడలో సంచలనం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ ఇద్దరిని రౌడీషీటర్ హత్య చేశాడు. ఈ ఘటన విజయవాడలో సంచలనం కలిగించింది. ఈఘటన విజయవాడ అన్నపూర్ణ థియేటర్ ఎదురు సందులో జరిగింది. పట్టపగలే..నగర నడిబొడ్డున ఇద్దరు యువకులు దారుణ హత్యకు గురయ్యారు. రక్తపు మడుగులో -మిగతా 2 లో ...

కంపు కొడుతోంది!

- నాలుగు రోజులుగా కొనసాగుతున్న కార్మికుల సమ్మె
- సమ్మెలో 3వేలకుపైగా వీఎంసీ సిబ్బంది
- నిలిచిపోయిన చెత్త సేకరణ
- నగరంలో పెరిగిన దుర్గంధం
- వ్యాధుల ముప్పుతో ప్రజలు బెంబేలు

రాష్ట్ర రాజధానికి ముఖద్వారమైన బెజవాడ నగరం కంపు కొడుతోంది. నాలుగు రోజులుగా ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి తీవ్రంగా దుర్గంధం వస్తోంది. దీంతో విషజ్వరాలు, అంటు వ్యాధులు, జీనల్ వ్యాధులు పెరిగే ప్రమాదం పొంచి ఉండటంతో నగర వాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్య ఇలాగే కొనసాగితే ఉధృతి పెరిగి ఎక్కడ అనారోగ్యాల భారిన పడతామోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మరి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యను చక్కబెట్టాలని నగర వాసులు కోరుతున్నారు.

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా సమ్మెలో ఉండటంతో నగరంలో పారిశుధ్య నిర్వాహణకు తీవ్రంగా అంతరాయం ఏర్పడి అస్థవ్యస్థంగా మారింది. డైలీ చెత్త సేకరణ నిలిచిపోవటంతో రోడ్లు అన్నీ చెత్త కుప్పలతో నిండిపోయాయి. నగర పాలక సంస్థ అధికారులు తాత్కాలిక సిబ్బందితో పారిశుధ్య నిర్వాహణ చేయిస్తున్నా కొద్దిమేరకైనా చెత్తను తరలించలేక చదికల బడుతున్నారు. నాలుగు రోజులుగా నగరంలో 2వేల టన్నుల వరకు చెత్త పేరుకుపోయినట్లు అంచనా. అయినా ప్రభుత్వంలో చలనంలేకపోవటం నగర ప్రజల పాలిట శాపంగా మారింది. నగరపాలక సంస్థలో సుమారు 3వేల మందికి పైగా ఆప్కాస్ సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. నగర వ్యాప్తంగా రోజుకు 550 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది. కార్పొరేషన్ పర్మినెంట్ సిబ్బంది, తాత్కాలిక సిబ్బందితో కార్పొరేషన్ వాహనాలు, క్లాప్ ఆటోలు, ట్రాక్టర్లుతో పనులు నిర్వహిస్తున్నా పూర్తి స్థాయిలో చెత్తను తొలిగించలేకపోవటంతో రోడ్లుపై చెత్త కుప్పలుకుప్పలుగా పేరుకుపోయి వందల టన్నుల్లో చెత్త మిగిలిపోతోందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

నిలిచిన డోర్ టూ డోర్ చెత్త సేకరణ

విజయవాడ నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది సమ్మెలోకి వెళ్ళటంతో నగరంలోని 64 డివిజన్ల పరిదిలో డోర్ టూ డోర్ చెత్త సేకరణ నిలిచిపోయింది. దీనితో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోవటంతో ప్రజలు భయటకు రావాలంటేనే తీవ్ర ఇక్కట్లుకు గురవుతున్నారు. నగరంలో -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

కంపు కొడుతోంది!

చెదురు మదురుగా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించటంతో పేరుకుపోయిన చెత్త వర్షం నీటికి తడిచి దుర్వాసన వెదజల్లటంతో పాటు అంటురోగాలు వస్తాయోనని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

మురుగు కాల్వల్లో పేరుకుపోయిన చెత్త

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులు నాలుగు రోజులుగా సమ్మెలోకి వెళ్ళటంతో నగరంలోని మురుగు కాలువలు శుభ్రం చేయకపోవటంతో కాలు వల్లో చెత్త పేరుకుపోయి మురుగునీరు సక్ర మంగా ప్రవహించటంలేదు. దీనితో నిలిచిన మురుగునీటి ప్రవాహం వల్ల దోమలు పెరగటంతో పాటు రోడ్డుపై నడవాలంటే ముక్కుమూసుకుని నడవాల్సిన పరిస్తితి ఏర్పడిందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితో చీకపడితే దోమలు చెండుకు తింటూ కంటిపై కునుకులేకుండా చేస్తున్నాయని పలు ప్రాంతాల్లో ప్రజలు ఆవేదన చెందుతున్నారు. మరి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ కార్మికుల సమ్మెను విరమింపజేసి పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని నగర వాసులు కోరుతున్నారు.

ఇద్దరిని పొడిచిన చంపిన రౌడీషీటర్!

పడి ఉన్న రెండు మృతదేహాలు చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కత్తితో పొడిచి హత్య చేసినట్టుగా పోలీసులు భావిస్తున్నారు. ఘటన స్థలాన్ని డీసీపీ కేజీవి సరిత పరిశీలించారు. మృతులు గవర్నర్‌పేటలోని ఓ హోటల్‌లో క్యాటరింగ్ పనులు చేసుకునే రాజు (25), వెంకట్ (35)గా పోలీసులు గుర్తించారు. హోటల్ సమీపంలోనే గది అద్దెకు తీసుకుని వీరు ఉంటున్నారు. గదిలో మద్యం సేవించి తరువాత వీరి మధ్య గొడవ జరిగి ఉండోచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే హత్య జరిగిన రోడ్డు నుంచి ఓ యువకుడు పరారైనట్లు పోలీసులు గుర్తించారు. అతనే హంతకుడా? లేక వేరే వారా అని ఇంకా నిర్ధారణకు రాలేదు, రెండు హత్యకు చేసింది కూడా రౌడీషీటర్‌గా పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ హత్యలు టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన రౌడీ షీటర్ జమ్ము కిషోర్ చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసత్రికి తరలించారు. పరారీలో ఉన్న రౌడీషీటర్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

2029 నాటికి శూన్య పేదరికం లక్ష్యంగా పీ4

కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో ఇంటింటి సర్వే ద్వారా 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని.. ఇప్పటికే 2,557 మంది మార్గదర్శులుగా ముందుకొచ్చారని, 18,373 కుటుంబాలను దత్తత తీసుకున్నారని వివరించారు. రెడ్‌క్రాస్, విజయవాడ మహానగర్ లయన్స్ క్లబ్, అమ్మా అసోసియేషన్ వంటి సంస్థలు కూడా పెద్దమొత్తంలో బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చాయన్నారు. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు తదితరులు ముందుకురావాలన్నారు. ఈ సమావేశంలో సీపీవో వై.శ్రీలత, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి జి.జ్యోతి, వివిధ పరిశ్రమలు, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మంగళగిరిలో మరో 2 వేల మందికి ఇళ్ల పట్టాలు

ఉండవల్లి నివాసంలో అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గతంలో 3 వేల మందికి సుమారు రూ.1000 కోట్ల విలువైన ఇళ్లపట్టాలు అందజేశామని, ఆగస్టులో మరో 2 వేల పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఇళ్లు లేని పేదల కోసం కొత్తగా టిడ్కో గృహ సముదాయాల స్థలసేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలో ప్రస్తుత టిడ్కో సముదాయం వద్ద పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో సీఎస్ఆర్, ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన 31 కమ్యూనిటీ హాళ్లు, 26 పార్కులు, శ్మశానాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఎడ్వంచర్ పార్కుగా ఎకో పార్కు అభివృద్ధి:

వరద నివారణకు మహానాడు కాలనీ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులతో పాటే సమాంతరంగా సుందరమైన పార్కును కూడా అభివృద్ధి చేయండి. మంగళగిరి శివాలయం పక్కన అధునాతన సౌకర్యాలతో నిర్మించిన మోడల్ లైబ్రరీ పనులు తుదిదశకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిడమర్రు మోడల్ పునర్మిర్మాణ పనులను సెప్టెంబర్‌లోగా పూర్తిచేయండి. మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బృహత్ ప్రణాళిక వేగవంతంగా పూర్తిచేసి త్వరలో పనులు ప్రారంభించండి. మంగళగిరిలో స్మార్ట్ స్ట్రీట్ బజార్, నిడమర్రు రోడ్డులో 350 షాపులతో అధునాతన కూరగాయలు, పూలు, పండ్ల మార్కెట్, పోలకంపాడు వద్ద రూ.2 కోట్లతో చేపల మార్కెట్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోండి. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్కు, నియోజకవర్గ పరిధిలో చెరువుల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ చర్చించారు. ఈ సమావేశంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హలీమ్ బాషా, ఎండోమెంట్స్ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎంటీఎంసీ ఎస్ఈ శ్రీనివాస రావు, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి కమ్యూనిస్టులే కీలకం

పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. దక్షిణ భారతదేశంలో తొలిసారిగా లెనిన్ విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. దీంతో లెనిన్‌సెంటర్‌గా ప్రసిద్ధి చెందిన సెంటర్‌ను లెనిన్‌పేరు మార్చాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మాట్లాడాన్ని తీవ్రంగా ఖండించారు. చరిత్ర తెలియకుండా మాట్లాడటం తగదని మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే బీజేపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. నగరాన్ని ముంచేసిన బుడమేరు అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని విమర్శించారు. తాత్కాలిక పనులు చేపట్టి చేతులు దులుపుకుంటే రాబోయే వర్షాలతో మరోముంపు పొంచిఉండే ప్రమాదం లేకపోలేదన్నారు. అపరేషన్ బుడమేరు సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి నగరంతో పాటు దిగువ ప్రాంతాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జి కోటేశ్వరావు మాట్లాడుతూ నగర రాజకీయాలను మార్చేవిగా ఈ మహాసభలు జరుగుతున్నాయని, డివిజన్ స్థాయి మహాసభలు విజయవంతంగా పూర్తి చేసుకున్నామని తెలిపారు. నగరంలో నెలకొన్న సమస్యలపై, పార్టీ బలోపేతానికి కార్యచరణ, నూతన జవసత్వాలతో ముందుకుసాగాలని పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. పార్టీ పరంగా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పూర్వవైభవానికి నాందిపలుకుతామని స్పష్టం చేశారు. ఈ మహాసభలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్ కోటేశ్వరరావు, నగర సహాయ కార్యదర్శులు లంకా దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య, కెవి భాస్కరరావు, బుట్టి రాయప్ప, పంచదర్ల దుర్గాంబ, కొట్టు రమణరావు, మూలి సాంబశివరావు, అప్పరబోతు రాములతో పాటు కార్యవర్గ సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాలేజీలో కొడుతున్నారని విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): కాలేజీలో కొడుతున్నారని విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈఘటన బుధవారం విజయవాడ భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. విద్యాధరపుంకు చెందిన వెంకట కృష్ణలంరాజు రోడ్ కాంట్రాక్ట్ వద్ద గుమస్తా పని చేస్తున్నారు. ఆయన ఒక కుమార్తె. కుమారుడు జీవన్ సాయి(16) భవానీపురంలోని నారాయణ జూనియర్ కాలేజీల ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 15వతేదీన మార్కులు తక్కువ వచ్చాయని కాలేజీలో కొడుతున్నారని కాలేజీ వెళ్లకుండా ఇంట్లో ఉన్నాడు. బుధవారం ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తొండం గట్టు చెరువులో పడి ఇద్దరు యువకులు మృతి

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం కోనాయి చెరువు పక్కన ఉన్న తొండం గట్టు వాగులో పడి ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గన్నవరం సగర్ల పేటకు చెందిన చైతన్య, సతీష్‌లులు బుధవారం ఆడుకొనేందుకు చెరువుగట్టుకు వెళ్లి ప్రమాదవశాత్తూ చెరువులో పడి మృతిచెందారు. గన్నవరం పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాలను గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

TO WHOM IT MAY CONCERN

This is for the information of all concerned that ID Card bearing **Serial No/ID number-1607631**, Name: **MARRI RAMU** have been reported lost/ misplaced / stolen to the company. You are warned against any transactions in cash/Cheque/DD against the above ID CARDAny person/ entity paying any money against any of the aforesaid id card shall be doing so at his/her/its own risk and peril as the payment so made shall not constitute valid discharge of obligations for payment of any dues of the Company. All transactions conducted inspite of the notice will be at the sole risk as to consequence of persons involved in such transaction and the company will not be liable in any manner whatsoever.

SBI CARDS & PAYMENT SERVICES PVT LIMITED

Court Notice

In the court of the VII Additional senior civil judge court at Vijayawada

O.S No:166/2023

Between:-

1) బత్తులు వెంకటరెడ్డి ,
2) బత్తుల సంధ్యారెడ్డి (వాద్లు 1మరియు 2 తరుపున స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ హెూల్డర్)
సానికొమ్ము వెంకశ్వరరెడ్డి ....వాది

మరియు

1) స్వస్తిక్ డిజిటల్ ప్రిన్,రిప్రజెంటెండ్ బై మేనేజింగ్ పార్టనర్ వి.చంద్ర శేఖర్,తండ్రి వేంకటేశ్వరరావు,డోర్ నెం: 27-1/5-3, గవర్నరుపేట, విజయవాడ-2
2) వడుగు చంద్ర శేఖర్,తండ్రి వేంకటేశ్వరరావు , డోర్ నెం: 11-98, పోలకంపాడు, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా ....1వ మరియు 2వ ప్రతివాద్లు

పై నెంబరు దావా లోని వాద్లు తరుపున పిడబ్ల్యు -3 చీఫ్ అఫిడవిట్ దాఖలు చేయగా, ప్రతివాద్లు 1వ మరియు 2వ అయిన మీకు నోటీసులు జారీ చేయు నిమిత్తం ది.21-07-2025కు శ్రీ కోర్టు వారు ప్రత్యమ్నాయ సర్వీసు గా పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ చేసియున్నారు. కావున ప్రతివాద్లు 1వ మరియు 2వ వారు ది 21-07-2025న ఉదయం గం॥10-30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని, హాజరై అభ్యంతరములు తెలియజేయ గలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా తేది: 21/07/2025
ఇట్లు
పిళ్ళా రవి , అడ్వకేట్,
సాటూరంగ చౌక్ , విజయవాడ-1
సెల్ ఫోన్ : 9848110109

జాతీయ మహిళా అధ్యక్షురాలిగా డా.ప్రశాంతి జాయ్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కవిత్వం, కళ, కౌన్సిలింగ్, మోటివేషన్, నాయకత్వం, ఫైనాన్షియల్ అవగాహన అన్నీ ఒక్కరిలో నిండిన విలక్షణమైన వ్యక్తి డా.ప్రసాంతి జాయ్‌కి జాతీయ మహిళా అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు అప్పగించటం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కళ, సాహిత్యం, సాంస్కృతిక వికాసానికి పాటుపడుతున్న ప్రముఖ సంస్థ అయిన తెలుగు వెలుగు సాహితీ వేదిక తరఫున ప్రకాశం జిల్లా కొంతపట్నం ప్రాంతానికి చెందిన డాక్టర్ ప్రసాంతి జాయ్‌కు జాతీయ మహిళా అధ్యక్షురాలిగా నియమించారు. ఆమె ఏకకాలంలో కవయిత్రి పదాలకు ప్రాణం పోసే భావకళాకారిణియే కాక క్యాన్సర్ బాధలో ఉన్నవారికి ఎమోషనల్ కౌన్సిలర్‌గా కృషి చేయటం గర్వకారణమని వక్తలు కొనియాడారు. డా.ప్రసాంతి జాయ్ స్పందిస్తూ ఈ పదవి నాకు గౌరవం కాదని ఇది ప్రతి మహిళా కళాకారిణికి ప్రేరణగా మార్చాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు. పదాలు కవితలుగా, నా మనసు మానవత్వంగా, నా శబ్దం శక్తిగా మారాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రేరణ, ప్రేమ, పట్టుదల ఇవే నా బలమని తెలుగు వెలుగు అవార్డులు ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతుల్ని ప్రపంచానికి పరిచయం చేయాలన్న లక్ష్యంతో వేదిక ముందుకు సాగుతున్నట్లు వివరించారు.

పి4 అమలుకై నిరుపేదలను, మార్గదర్శిలను గుర్తించండి

విశాలాంధ్ర-పెదపారుపూడి : సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ4 పథకంలో (నిరుపేద కుటుంబాలు) బంగారు కుటుంబాలు (ధనవంతులు) మార్గదర్శిలను గుర్తించి కుల, మత, వర్గ, తేడా లేకుండా ప్రతి మానవుడు సమాజంలో సమానంగా ఉండే రీతిలో ఉండాలనే ఆలోచన చేసిన చంద్రబాబు ప్రయత్నం ను గ్రామీణ ప్రాంతాలలో అమలుచేసి దత్తత తీసుకునేందుకు పి4 ఎంతగానో ఉపయోగపడుతుందని మండల ప్రత్యేక అధికారి సాయి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్ బుధవారం అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల దళిత నాయకులు పాల్గొని పి4 బంగారు కుటుంబాలను, మార్గదర్శిలను గుర్తించే విధానంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాజీ సభ్యులు చిలక ఆంజనేయులు, నాయకులు కలపాల కిషోర్, దూళ్ల జమ్మి బాబు, పాగోలు కాటంరాజు, జుజ్జువరపు భాను ప్రసాద్ (బాజీ), ధగాని లెనిన్, గుడ్డేటి సుధాకర్, దాసు రమేష్, రాచూరి ప్రభుదాస్, మెండెం బసవయ్య,భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను కలిసిన సాయి ప్రకాష్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం చినముత్తేవికి చెందిన యారా సాయిప్రకాష్ (విజయవాడ) వైసీపీ రాష్ట్ర కమిటీ సంయుక్త కార్యదర్శిగా నియమితులైనారు. ఈనేపద్యంలో బుధవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కుటుంబ సభ్యులతో కలిశారు.

గర్భిణీలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర, కూచిపూడి : కూచిపూడిరవి ప్రకాష్. సిలికానాంధ్ర సంజీవనివైద్యాలయంలో బుధవారం కూచిపూడి రోటరీ క్లబ్ఆధ్వర్యంలో గర్భిణీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ లిల్లీ పాల్, పీడియాట్రిక్ విభాగ వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రియ పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. గర్భిణీ స్త్రీలు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు, ఆహార నియమాలు, ఆపరేషన్ రహిత సాధారణ కాన్పు ఉపయోగాలు గురించి వారుపూర్తి వివరంగా తెలిపారు ఈ శిబిరంలో పాల్గొన్న 80 మంది.గర్భిణీ స్త్రీలకు రోటరీ కూచిపూడి పౌష్టిక ఆహారం అందించారు కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ హనుమ కుమార్, అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి హెచ్ ఆర్ ఎస్ సాయి , డైరెక్టర్లు పాగోలు రమేష్ బాబు , దండమూడి వంశీకృష్ణ పిన్నమనేని గోపాలకృష్ణ లతోపాటు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల బిగింపు వెంటనే ఆపాలి

విశాలాంధ్ర-గన్నవరం : స్మార్ట్ మీటర్లు బిగింపును వెంటనే నిలిపివేయాలని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గన్నవరంలోని సీపీఎం కార్యాలయంలో స్మార్ట్ మీటర్లపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ ట్రూ ఆఫ్ చార్జీలు ఇందన సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 24, 25 సంవత్సరం మధ్యకాలంలో వినియోగదారులకు నుండి అదనపు వసూలు చేసిన రూ.277 కోట్లు వెంటనే తిరిగి చెల్లించాలని గతంలో జగన్ ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లు పెడుతుంటే చంద్రబాబు నాయుడు గగోలు పెట్టి అధికారం ఇస్తే ఒక్క రూపాయి కూడా పెంచనని చెప్పిన చంద్రబాబు మోడీ మాటలు విని ప్రజలపై స్మార్ట్ మీటర్లు రూపంలో పెట్టటానికి సిద్ధపడ్డాడని విమర్శించారు. సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ జగన్ చంద్రబాబునాయుడు మోడీకి దాసోహం అయ్యారని, మోదీ చెప్పినట్లుగా చంద్రబాబు ప్రజలపై భారాలు మోపుతున్నాడని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు పేదలకు పెనుబారంగా మారుతుందని, రీఛార్జి రూపంలో ప్రజలను దోచుకుంటున్న ఆదాని స్మార్ట్ మీటర్‌కు అయ్యే ఖర్చు వినియోగదారే భరించాలని స్మార్ట్ మీటర్లకు అయ్యే ఖర్చు 16,000 వినియోగదారుడు భరించాల్సి వస్తుందని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు అండగా వామపక్ష పార్టీలు నిలవాలని అన్నారు. స్మార్ట్ మీటర్ల ప్రజలకు తెలియజేసి స్మార్ట్ మీటర్లు బిగించకుండా ప్రజల ద్వారా వ్యతిరేకించేల చెయ్యాలి అన్నారు. అలాగే ఈ నెల 20న స్మార్ట్ మీటర్లపై మండల సమావేశం పరిచి గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి తాతబ్బాయి, అనుమోలు వెంకటేశ్వరావు, సిహెచ్ రాజేశ్వరరావు, సూరగని సాంబశివరావు, రామకృష్ణ, బాబావల్లి, బడుగు మరియదాసు, సాంబయ్య, సీపీఐ నాయకులు కట్టవరపు విజయరావు, కట్టవరపు మోహన్‌రావు, వెంగళ శివయ్య, నందం బసవేశ్వరావు, కట్టవరపు బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ యూత్ స్కిల్ డే

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష అభియాన్, ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ యూత్ స్కిల్స్ డే సందర్భంగా యువజన నైపుణ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు అగ్రికల్చర్, ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్స్ వృత్తి విద్యా విభాగముల యందు పోటీలను నిర్వహించి ప్రశంసా పత్రములు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జి. శ్రీనివాసబాబు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, ఒకేషనల్ ట్రైనర్స్ ఎం.వినయ్ శ్రీ , ఎన్. గోపాల్ , ఎస్. బాల వెంకట కృష్ణ పాల్గొన్నారు.

నవ్య శ్రీ మెన్యూర్‌పై విజిలెన్స్ దాడి

విశాలాంధ్ర-గంపలగూడెం : పెద్దకొమెరలోని శ్రీ మెన్యూర్స్ అండ్ జనరల్ మర్చంట్‌లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించడం జరిగింది. తనిఖీల్లో భాగంగా ఎరువు లైసెన్స్ నందు ఓ ఫార్మ్ జతపరిచి లేనందున, సూక్ష్మ పోషక ఎరువులను స్టాఫ్ సేల్స్ ఇచ్చారు. ఈ స్టాప్ సేల్స్ ఇచ్చిన సూక్ష్మ పోషక ఎరువుల విలువ 1,38, 480 రూపాయలుగా నిర్ధారించారు. ఎరువులు, పురుగుమందులు విత్తనములు ఎమ్మార్పీ ధరల కంటే అధికముగా విక్రయించరాదని సూచించారు. విజిలెన్స్ వి. హనుమంత రావు, విజిలెన్స్ ఎస్ఐ కే .నాగరాజు , విజిలెన్స్ కానిస్టేబుల్ కే.వెంకటేష్, తిరువూరు ఏడిఏ ఏవీఎస్. రంగారావు, మండల వ్యవసాయ అధికారి వివిఎస్ ఆర్ఎస్.హరీష్‌కుమార్ ఉన్నారు.

ఎన్నికల హామీల అమలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా బుధవారం రాత్రి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసిపామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మండలం నిడుమోలు, వీరాయలంక గ్రామాల్లో "సుపరిపాలన-తొలి అడుగు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు ప్రతి బూత్‌లో ఇంటింటికి సందర్శించాలని సూచించారు. సంవత్సరకాలంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలనిప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ వాళ్ళ సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొమరగిరి అంజలి ఎమ్మెల్యే కుమార్ రాజా సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపిమండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు లింగంమనేనిరామలింగేశ్వర రావు, వీరంకి తులసీదాస్, జనసేన నేత పోతుల వెంకట శివ శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు జొన్నలగడ్డ సామ్రాజ్యలక్ష్మి, నాయకులు గుత్తికొండ పద్మ, జొన్నలగడ్డ రాజేంద్రప్రసాద్, జొన్నలగడ్డ రవి, గొంతుపులిరాము, గొంతుపులి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి : ఏఎంసీ చైర్మన్ కనకదుర్గ

విశాలాంధ్ర-చల్లపల్లి : రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ అన్నారు. చల్లపల్లి మండలం మంగళాపురంలో వ్యవసాయశాఖ ద్వారా రైతులకు పొలంగట్లపై చల్లుకునేందుకు నూరుశాతం రాయితీపై కంది విత్తనాల పంపిణీ కార్యక్రమం ఏఎంసీ ఛైర్మన్ చేతులమీదుగా బుధవారం జరిగింది. ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ, మండలంలో రైతులు పొలం గట్లపై కంది విత బినాలు చల్లుకునేందుకు నాలుగు క్వింటాళ్లు విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతుల కోసం అందుబాటులో ఉన్న పథకాల గురించి, యాంత్రీకరణ గురించి తెలియచేశారు. విత్తనాలు కావలసిన రైతులు ఆధార్కార్డు, పట్టాదారు పాసుపుస్తకం నకలుతో సంబంధిత రైతుసేవాకేంద్రానికి వెళ్లాల్సిందిగా కోరారు. గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, ఏవో కె.మురళీకృష్ణ, రైతు ప్రముకులు పరుచూరి కమలాకరరావు, వీఏఏ జి.లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

LOSS OF PASSPORT

I, **YARRAMALLI SAI SRAVYA** D/o **Y.Radha Krishna Murthy**, Resident of D.No. 15-114, Prabhunagar, Poranki, Vijayawada, NTR District, I Lost my Original **Passport. No. U2192241** on **Dt.12-07-2025,** during my transit at PVR Mall, Vijayawada. If anybody found, please inform me on the above address or contact me over my phone **No. 73967342024**

స్మార్ట్ మీటర్ల దోపిడిపై ప్రజా ఉద్యమం

విశాలాంధ్ర -మచిలీపట్నం : రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలపై విద్యుత్తు భారాలు మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి సామాన్యులకు అండగా ఉండాలంటే ప్రజా ఉద్యమాల ద్వారానే సాధ్యమని సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శి వై నరసింహారావు లు పేర్కొన్నారు. విద్యుత్ చార్జీల పెంపుదల వ్యతిరేక ఐక్య ప్రజా వేదిక ఆధ్వర్యంలో మచిలీపట్నం బుట్టాయిపేట జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటీయు జిల్లా అధ్యక్షులు కళ్లెం వెంకటేశ్వరరావు, ఏఐటీయుసి జిల్లా సహాయ కార్యదర్శి లింగం ఫిలిప్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలను దోచుకుంటున్న విధానంపై తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఒప్పుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల దురదృష్టం కొద్దీ తెలుగుదేశం, జనసేన, వైసిపి పార్టీలు మోడీకి సాగిలపడి ప్రజల ప్రయోజనాలను తుడిచి పెట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలకు తలుపులు బార్లా తెరుస్తున్నారన్నారు. జులై 17- 22 తేదీల మధ్య సదస్సులు నిర్వహణ, 23- 29 తేదీల మధ్య ఇంటింటి ప్రచారం సంతకాల సేకరణ కార్యక్రమం, జులై 30 ఆగస్టు 4 తేదీల మధ్య వీధి సమావేశాలు, ప్రదర్శనలు ఆగస్టు 5వ తేదీన విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వం నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకోవాలని చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు అండగా స్మార్ట్ మీటర్లు వ్యతిరేక ఉద్యమంలో ఎల్ఐసి ఉద్యోగులు కింది స్థాయి సిబ్బంది పూర్తిగా సహకరిస్తామని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లను రాష్ట్రంలో బిగించకుండా చేపట్టే ఉద్యమంలో భాగంగా ప్రజా వేదిక రూపొందించిన తీర్మానాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణ రావు ప్రవేశపెట్టగా రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన వివిధ పక్షాల సభ్యులు చేతులెత్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణరావు, ఏఐవైఎఫ్ నాయకులు సిద్ధ బత్తుల శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ కోసూరు అప్పారావు, వక్కలగడ్డ శాఖ కార్యదర్శి నక్క శ్రీను,జిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు, గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్ర రావు, టైలర్స్ అసోసియేషన్ మచిలీపట్నం నగర అధ్యక్షులు రామాంజనేయులు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకులు చీకటి రాజేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, సిఐటియు మచిలీపట్నం కన్వీనర్ చిరువోలు జయరావు, సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, ట్రాన్స్పోర్ట్ కార్మికుల సంఘం నాయకులు మర్రపు పోలినాయుడు, ఐద్వా మచిలీపట్నం నగర కమిటీ నాయకురాలు మర్రపు పద్మావతి, భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా నాయకులు కెవి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి నమస్తే

అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు బుధవారం కొత్త రాజరాజేశ్వరిపేటలో నేషనల్ యాక్షన్ ఫర్ మెకానైజ్డ్ ఏకో సిస్టం(నమస్తే) కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి వారికి పీపీఈ కిట్లు, ఆయుష్మాన్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై వారికి అవగాహన కల్పించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ సోమరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖరీఫ్‌లో వలస కూలీలదే హవా..

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్లో ఎదురవుతున్న కూలీల కోరత వలన రైతులు వలస కూలీల కోసం ఎదురుచూస్తున్నారు.ఈ సంవత్సరం వారి సాగు లో వారిదే ఆధిపత్యం అంటున్న రైతులు.స్థానిక కూలీలైతే మహిళలు ఎకరానికి తొమ్మిది నుంచి పన్నేండుగురు నాటు వెస్తారని మనిషికి కూలి రూ.400 మగవారికి రూ.600 తీసుకుంటున్నారని అదే వలస కూలీలైతే మగ,మహిళా కూలి లు ఇరువురు ఉదయం తొమ్మిది గంటల కు చేతిలో ఉంటారని ఎకరానికి రూ.4200 నుంచి రూ.4500 తీసుకుని నారు లాగుట, నాటు వేయుట, బాటలు తీస్తారని రోజుకు ఎనిమిది ఎకరాల లో పనిచేస్తున్నారని రైతులు తెలిపారు.వలస కూలీలు అవనిగడ్డ కోడూరు నాగాయలంక నుండి ఆటోల్లో వచ్చి రైతుని పై ఖర్చు అడగకుండా వెళ్ళతారని చోరగుడి కి చెందిన రామారావు తెలిపారు.

పెద్దాయనా.. టిఫిన్ బాగుందా..?

అన్న క్యాంటీన్ తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ: సీఎం చంద్రబాబు సంకల్పానికి అనుగుణంగా అన్నార్తులకు ఆత్మీయత పంచే అన్న క్యాంటీన్లలో నిర్వహణ పరంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టర్ గాంధీనగర్‌ని అన్న క్యాంటీన్‌ను తనిఖీచేసి కార్యకలాపాలను పరిశీలించారు. అల్పాహారం కోసం క్యాంటీన్‌కు వచ్చిన వారితో మాట్లాడి క్యాంటీన్ సమయానికి తెరుస్తున్నారా? ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది? ఏమైనా ఫిర్యాదులున్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడంలో ఉన్న ఆనందం మరెక్కడా లభించదని, ఇలాంటి మంచి కార్యక్రమంలో భాగమవుతూ నిబద్ధతతో సేవలందించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి క్యాంటీన్‌లోనూ అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని, లబ్ధిదారుల నుంచి తీసుకుంటున్న ఫీడ్‌బ్యాక్‌ను నిరంతరం విశ్లేషిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

దళారీ వ్యవస్థను సహించేది లేదు

రైతుబజార్లలో దళారీ వ్యవస్థ ఎలాంటి అవకతవకల ఆనవాళ్లు కనిపించినా సహించేది లేదని.. పూర్తి పారదర్శకతతో వినియోగదారులకు రైతు బజార్లు సేవలందించాల్సిందేనని, ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. బుధవారం ఉదయం కలెక్టర్ నగరంలోని గాంధీనగర్ సాంబమూర్తి రోడ్డు రైతు బజార్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయల విక్రయ స్టాళ్లను పరిశీలించి, ధరల పట్టికలను పరిశీలించారు. వినియోగదారులతో మాట్లాడి రైతు బజారు ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఎస్టేట్ అధికారి విధుల్లో లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. దివ్యాంగ కేటగిరీలో ఓ వ్యక్తికి స్టాల్‌ను కేటాయించగా ఆ స్టాల్‌లో వేరొకరు ఉండటంపై ఆరా తీశారు. కలెక్టర్ రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను నిర్దేశ రేట్ల ప్రకారం అందించాలని, స్టాళ్ల నిర్వాహకులు వినియోగదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు.

న్యాయవ్యవస్థపై నమ్మకం కలిగించాలి : న్యాయమూర్తి భాస్కరరావు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- న్యాయ వ్యవస్థను ఆశ్రయిస్తే తక్షణమే సత్వర న్యాయన్ని పొందవచ్చు అనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించి, వారికి సొమ్ముని ,సమయాన్ని అందచేయాలని బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీస్ కమిటీ అధ్యక్షుడు ఎం భాస్కరరావు అన్నారు. లోక్ అదాలత్ మీడియేషన్ పై ప్రజలకు అవగహన కల్పిస్తూ బుధవారం స్థానిక కోర్టు ఆవరణ నుండి స్థానిక అంభెడ్కర్ సెంటరు వరకు న్యాయవాదులు ,సిబ్బంధి ,పోలీసువారితో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎం భాస్కరరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు వారి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా 90 రోజులలో అత్యధిక కేసులు పరిష్కారం కోసం మీడియేషన్ సెంటర్ ద్వారా ఉన్న అన్ని కేసులు పరిష్కారానికి న్యాయవాదులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. బార్ అసోషియోషన్ అధ్యక్షులు యాళ్ళ సోమశేఖర్ ,న్యాయవాదులు తమ్మన సురేష్ ,సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'మధ్యవర్తిత్వం-దేశం కోసం' ర్యాలీ

విశాలాంధ్ర-కూచిపూడి : 'మధ్యవర్తిత్వంతోకేసులు పరిష్కారం'కు జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికారసంస్థల ఆదేశాలతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మొవ్వ కోర్టు న్యాయమూర్తి స్వర్ణలత వోల్గా మార్క పేర్కొన్నారు. దీనిలో భాగంగానే ప్రజలకు అవగాహన కోసం బుధవారం మొవ్వలో బైక్ ర్యాలీ నిర్వహించారు. న్యాయస్థానంలో నిరంతరం జరిగే మధ్యవర్తిత్వ కార్యక్రమంలో వివాహ సంబంధ మైనవివాదాలు, ప్రమాద, చెక్ బౌన్స్, భూముల పంపకాల కేసులు పరిష్కరించుకోవచ్చునని ఆమె సూచించారు. బైక్ ర్యాలీలో ఆమెతో పాటు న్యాయస్థాన పర్యవేక్షకురాలు మేకా సావిత్రి, న్యాయస్థాన సిబ్బంది, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, ఎం.ఎల్.ఎస్.సి స్టాఫ్ ఎం రాణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దృగ్గణితం క్యాలెండర్ అమలు చేయాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో దృగ్గణితం క్యాలెండర్ అమలు చేయాలి అని భారతీయ తెలుగు దృగ్గణిత పంచాంగకర్తల సమాక్య సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ద్విభాష్యం సుబ్రహ్మణ్యం శర్మ సూచించారు. బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ తెలుగు దృగ్గణిత పంచాంగకర్తల సమాక్య సేవా సంఘం సమావేశాలు గుంటూరులో 3 రోజుల ఆటు నిర్వహించామని ఇందులో పండితులు పాల్గొన్నారని వారు అనేక విషయాలుఐ చర్చించటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కె ఆర్ వి ప్రసాద్, పులిపాక చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-పెడన : గురివిందగుంట, మరియు చేవేంద్ర గ్రామాల్లో గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని పెడన మండల వ్యవసాయ శాఖ అధికారి సజ్జ. జెన్నీ నిర్వహించారు. రైతు సేవా కేంద్రం పరిధిలో గల గురివిందగుంట, చేవేంద్ర గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులు సొంతంగా పంట బీమా నమోదు చేయించుకోవాలని అన్నారు.

నగర పంచాయతీ కమిషనర్‌కు సీపీఐ నేతల సన్మానం

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ కమిషనర్‌గా వెంకటేశ్వర్లు వచ్చిన విషయం విధితమే. ఈ సందర్భంగా సీపీఐ దాచేపల్లి మండల శాఖ నాయకులు బుధవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించి ఘనంగా సన్మానించారు. నగర పంచాయతీ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. వారిలో పార్టీ సీనియర్ నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, సీపీఐ మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు, సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా తంగెళ్ల శ్రీనివాసరావు

విశాలాంధ్ర-దాచేపల్లి : దాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) చైర్ పర్సన్‌గా తంగెళ్ళ శ్రీనివాసరావును ప్రభుత్వం తాజాగా నియమించినట్లు సంఘ సీఈఓ కాశివరపు సాంబ శివరావు తెలిపారు. అదేవిధంగా పర్సన్లుగా(సభ్యులు) నడికూడి, కేసానపల్లికి చెందిన గోళ్ళ నారాయణ, షేక్ జానయ్యను నియమించినట్లు చెప్పారు. జిల్లా సహకార బ్యాంకు దాచేపల్లి బ్రాంచి పరిధిలో ఉన్న ఈ సొసైటీ కింద 3,600 మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారు. ఏటా దాదాపు రూ.40 కోట్ల వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి. తెలుగుదేశం పార్టీకి చెందిన ఈ ముగ్గురు సీనియర్ నేతలు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీని వాసరావుకు విధేయులుగా ఉన్నారు. వారిలో తంగెళ్ళ శ్రీనివాసరావు తెలుగు దేశం ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నారు. దాచేపల్లి పూర్వ పంచాయతీ సర్పంచ్‌గా చేశారు. ఫ్రెండ్స్ ట్రూ సర్వీసు ఫౌండేషన్ ద్వారా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దుర్గాదేవీ ఉత్సవ కమిటీ ద్వారా ఏటా భక్తి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. తంగెళ్ళకు తాజాగా ఈ సొసైటీ అధ్యక్ష పదవి వరించింది. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకుడైన గోళ్ళ నారాయణ నడికూడి పూర్వ సొసైటీ అధ్యక్షునిగా చేశారు. మిర్చి వ్యాపారి అయిన షేక్ జానయ్య పార్టీ మైనార్టీ విభాగం సీనియర్ నాయకుడు. పదవులు వరించిన ఈ ముగ్గురు నేతలు గురజాల ఎమ్మెల్యే శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

సత్వర న్యాయం కోసం మధ్యవర్తిత్వ కమిటీలు

విశాలాంధ్ర - చిలకలూరిపేట : రాజీ మార్గమే...రాజ మార్గమని ఏళ్ల తరబడి పెండింగులో ఉన్న కేసులకు లోక్ అదాలత్‌తోనే సత్వరమే పరిష్కారం లభిస్తుందని న్యాయమూర్తి నరేంద్ర రెడ్డి అన్నారు. చిలకలూరిపేట మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వ హించారు. పట్టణంలోని జూని యర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి నరసరావుపేట సెంటర్ వరకు ర్యాలీ కొన సాగింది. ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం అనేది ఒక శక్తివంతమైన వివాద పరిష్కార ప్రక్రియ. ఇది తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో వివా దాలను పరిష్కరించడానికి ఒక గొప్ప మార్గమని తెలిపారు. కేసులకు సంబంధించి ఉభయపక్షాలు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం కోరితే ఆ కేసును వెంటనే పరిష్కారించుకునేందుకు వీలుందని తెలిపారు. కోర్టులో నూతనంగా మధ్యవర్తిత్వం కమిటీని నియ మించినట్లు పెండింగ్ కేసులను పరిష్కారం చేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ సభ్యులు, పోలీసులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

గ్రామాలకు నాణ్యమైన విద్యుత్

విశాలాంధ్ర - కారంపూడి : మండలంలోని గ్రామాలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు మిరియాల విద్యుత్ ఉపకేంద్రంలో లైన్‌బ్రేకర్‌ను ఏర్పాటు చేశామని ఏఈ వీరాంజనేయులు తెలిపారు. బుధవారం మాచర్ల ఈఈ సింగయ్య ఆదేశాల మేరకు కోటి రూపాయాల నిధులతో లైన్‌బ్రేకర్లను చార్జింగ్ చేశామన్నారు. ఈ లైన్‌బ్రేకర్ వలన మిరియాల, లక్ష్మీపురం, దిప్పిచర్ల గ్రామాలకు నిరంతరం 3 ఫేస్ కరెంటు అందించవచ్చన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి పగలు 9 గంటలు 3 ఫేస్ విద్యుత్‌ను పంపిణీ చేయవచ్చన్నారు. గ్రామాలలో పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన విద్యుత్‌ను ఈ లైన్‌బ్రేకర్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌ఇన్‌స్పెక్టర్ గౌరీశంకర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సీపీఐ తాడేపల్లి ప్రాంత ద్వితీయ మహాసభ

విశాలాంధ్ర - తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి ప్రాంత సీపీఐ ద్వితీయ మహాసభకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ మహాసభకు సంబంధించి ఇప్పటికే సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఫ్లెక్సీలు, బ్యానర్లు, ఎర్ర జెండా తోరణాలతో ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కంచర్ల కాశయ్య, తుడిమెల్ల వెంకటయ్య మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీన గురువారం ఉదయం 10 గంటలకు జరిగే మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు ముసునూరు సుహాస్, గుంటక సాంబిరెడ్డి, మానికొండ దాంగే తదితరులు పాల్గొంటారని తెలిపారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు విచ్చేసి మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించిన జగన్

విశాలాంధ్ర - చిలకలూరిపేట : ఏం చేసైనా.. ప్రజల్ని ఎంతగా మోసగించైనా, ఏ విధంగా ఏమార్చైనా సరే ముఖ్యమంత్రి కావాలన్న దురాశతో జగన్ 2019లో ప్రజలకు అడ్డగోలుగా హామీ లిచ్చాడు. కొన్నిచోట్ల ప్రజలు అడగకుండానే వారి మెప్పుకోసం నోటికి పనిచెప్పాడు. తీరా అధికారం దక్కగానే హామీలన్నింటినీ కట్టగట్టి తాడేపల్లి ప్యాలెస్‌లో అటకెక్కించాడు. అలాంటి వ్యక్తి నేడు నిస్సిగ్గుగా 80శాతం హామీలు అమలుచేసిన చంద్రబాబును హామీలపై ప్రశ్నిస్తున్నాడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏరుదాటే దాకా... ఏటిమల్లన్న, దాటా క బోడి మల్లన్న అన్నట్లుగా 2019 ఎన్నికల వేళ ప్రజ లకు అరచేతిలో స్వర్గం చూపించిన జగన్.. ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోగానే.. వారికి ముఖం చాటేశాడు. ఎక్కడ తాను చెప్పిన వాటిపై తనను నిలదీస్తారోనన్న భయంతో పరదాలు.. పోలీసు పహారాల మధ్య దాక్కొని పాలన చేశాడు. చంద్ర బాబు 143 హామీలిచ్చాడని అబద్ధాలాడుతున్న జగన్ ముందు తాను ప్రజలకు చెప్పిన హామీలపై మాట్లాడాలి. హామీలు విస్మరించి ప్రజల్ని వంచిం చడం జగన్ నైజమైతే... చెప్పినవే కాదు.. ఇంకా ఎన్నో చేస్తానని నేరుగా ప్రజల్లోకి వెళ్లి చెప్పడం చంద్ర బాబు మేనరి జం అంటూ స్పష్టం చేశారు. 5ఏళ్లలో 30 లక్షల ఇళ్లు కట్టిస్తానని మాటిచ్చి.. టీడీపీ కట్టించిన టిడ్కో ఇళ్లకు రంగులేసి పాడుపెట్టాడని, కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్ని మారుస్తానని చెప్పి.. సర్కార్ దవాఖానాల్లో దూది...సిరంజీలు కూడా లేకుండా చేశాడని. చివరకు కరోనా సమయంలో ఆక్సిజన్ అందించలేని జగన్ అసమర్థత లక్షలాది చావులకు కారణమైందని గుర్తు చేశారు. వందలాది హామీ లిచ్చి, అరకొరా అమలుచేసి, రాష్ట్రప్రజల్ని మోసగించిన గొప్ప మోసగాడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతా డన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వనివి కూడా అమలుచేసి ఇంకా చేస్తానని ధైర్యంగా చెబుతున్న నాయకుడు చంద్రబాబుని పేర్కొన్నారు. గతంలో హామీల అమలుపై టీడీపీ నేతలు ఎప్పుడు ప్రశ్నిం చినా "ఐదేళ్లు అధికారంలో ఉంటాం ఎప్పుడైనా అమలు చేస్తాం" అన్న జగన్ రెడ్డి.. వైసీపీ నేతలు ఇప్పుడు బుద్ధిలేకుండా ఏడాదిలో 80శాతం హామీలు అమలచేసిన చంద్రబాబును, ఏముఖం పెట్టుకొని ప్రశ్నిస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి ప్రశ్నించారు.

ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ 67వ రోజు ప్రజాదర్బార్

విశాలాంధ్ర - తాడేపల్లి : విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో బుధవారం 67వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. ప్రతిఒక్కరిని స్వయంగా కలిసిన మంత్రి.. వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు. వ్యాపారంలో వాటా ఇస్తానంటూ కాకినాడకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనుచరుడు కె.రాజభాస్కర రెడ్డి రూ.1.77 కోట్ల మేర మోసం చేశాడని, విచారించి తగిన న్యాయం చేయాలని బాపట్లకు చెందిన దొప్పలపూడి విష్ణు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అర్జీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

విశాలాంధ్ర - పొన్నూరు : పొన్నూరు పట్టణంలోని శెట్టి కోటయ్య మెమోరియల్ మున్సిపల్ పాఠశాలను బుధవారం పొన్నూరు మండల విద్యాశాఖ అధికారి-2 కొల్లి విజయ భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయుల, విద్యార్థుల అటెం డెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరీక్షించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతం పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు.

ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో తనిఖీ

విశాలాంధ్ర - వినుకొండ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వ్యవ సాయ శాఖ డైరెక్టర్ ఎస్ డిల్లీ రావు ఆదేశాల మేరకు బుధ వారం అంతర జిల్లా కమిటీలుగా ఏర్పాటైన అధికారులు ఏలూరు జిల్లా కోట రామ చంద్రపురం, సహాయ వ్యవసాయ సహాయకులు పిజి బుజ్జిబాబు, విజయవాడ రీజినల్ విజిలెన్స్ విభాగం ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహమ్మద్ ఉమర్ , సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి సత్తెనపల్లి, వినుకొండ మండల వ్యవసాయ అధికారి జీ వరలక్ష్మి లు బుధవారం వినుకొండ పరిధిలోని విత్తనాలు, ఎరువులు ,పురుగుమందుల షాపులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎరువుల పురుగుమందుల లైసెన్సులను స్టాక్ రిజిస్టర్లు ఇన్వాయిస్లు తనిఖీ చేశారు. ప్రతి డీలరు తప్పనిసరిగా స్టాక్ బోర్డు నిర్వహించాలని ,స్టాక్ వివరములను స్టాక్ రిజిస్టర్ లో ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని, రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలనని, ఎమ్మార్పీలకు మించి విక్రయించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్ లో నిల్వలు గోదాముల్లోల్ నిల్వలు పరిశీలించారు.

ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన లఘు ఉద్యోగ భారతి ఏపీ రాష్ట్ర కమిటీ

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : లఘు ఉద్యోగ భారతి - ఆంధ్రప్రదేశ్ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కమిటీ ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావును మంగళగిరిలోని వారి కార్యాలయంలో బుధవారం కలిసింది. ఈ ప్రతినిధి బృందంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తులసి యోగిష్ చంద్ర, కోశాధికారి ధర ణీష్, ఉపాధ్యక్షులు కమల్ నయన్ భాంగ్, సంయుక్త ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కార్యదర్శి తోట రామకృష్ణ, ఈసీ సభ్యులు విఠల్ ప్రసాద్ ఉన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరిస్తూ కమిటీ ఒక వినతి పత్రాన్ని సమర్పించింది. చర్చించిన అంశాలలో అధిక పారిశ్రామిక విద్యుత్ ఛార్జీలు, ప్రభుత్వ శాఖల నుంచి ఆలస్యంగా చెల్లింపులు, నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత, ఆర్థిక సహాయం పొందడంలో ఇబ్బందులు, మెమోరాండం ఆఫ్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్(ఎంఓడీటీ)పై అధిక ఛార్జీలు ఉన్నాయి. చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకరరావు నూతన రాష్ట్ర కమిటీకి అభినందనలు తెలుపుతూ రాష్ట్ర కమిటీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తులసి యోగిష్ చంద్రకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎంఎస్ఎంఈల అభివృద్ధి కోసం పనిచేస్తానని, పూర్తి మద్దతు ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు.

విశాలాంధ్ర

పెట్రోల్ పోసి దంపతులకు నిప్పు

విశాలాంధ్ర - నూజెండ్ల : మండలంలోని ఐనవోలు గ్రామం లో ఆరుబయట నిద్రిస్తున్న దంపతులపై గుర్తుతెలియని దుండగులు పెట్రోల్ పోసి నిప్పుపెట్టిన ఘటన బుధవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. ఐనవోలు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మంగమ్మలు వారి ఇంటి బయట నిద్రిస్తున్న సమయంలో సుమారు 2 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించారు. మంటల్లో చిక్కుకున్న వారి అరుపులు వినిపించడంతో స్థానికులు వెంటనే స్పందించి, మంటలను ఆర్పేసి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వారిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగమ్మ మృతి చెందింది. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, డీఎస్పీ సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ దాడికి పాల్పడిన వారిని గుర్తించి, పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నామని ఈ దాడి వెనుక గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందన్నారు. వ్యక్తిగత కక్షలు, ఆస్తి వివాదాలు లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

హింసను రెచ్చగొడుతున్న వైసీపీ గుర్తింపును రద్దు చేయాలి : జీవీ

- వైసీపీకి ప్రజల తిరస్కారం తప్పదు
- వినుకొండలో సుపరిపాలన కార్యక్రమంలో చీఫ్ విప్

విశాలాంధ్ర - వినుకొండ : సమాజంలో హింసను రెచ్చగొడుతున్న వైసీపీ గుర్తింపును ఎన్నికల సంఘం తక్షణ రద్దు చేయాలని చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తిగా మారిన ఆ పార్టీకి ఎప్పటికైనా ప్రజల తిరస్కారం తప్పదన్న ఆయన ఈసీ చర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం వినుకొండ పట్టణంలోని 3వ వార్డు ఇందిరానగర్‌లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారంలో జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి తన తరఫున కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మీడి యాతో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజా స్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా, శాంతియుత వాతావరణాన్ని భగ్నం చేసే చర్యలు వైకాపా చేస్తున్న తీరును ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించి, ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలి, అని డిమాండ్ చేశారు. వారు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇలానే హింసాప్రవృత్తిని ప్రదర్శించారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను టార్గెట్ చేసి ప్రాణాలు తీశారని మండిపడ్డారు. కళాశాలల్లో గంజాయి అమ్మడమే కాక, రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ మద్యం విషం చిమ్మింది ఇంకా ఎవరు మరిచిపోలేదని ధ్వజమెత్తారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వ సాధించిన విజయాలనూ వివరించారు. జీవీ. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నామని, జగన్ హయాంలో పరిశ్రమలు పారిపోతే కూటమి ప్రభు త్వం వచ్చాక ఏడాదిలోనే రూ.9.3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయన్నారు. వీటి ఫలితంగా 8.5 లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశా లున్నాయని, అది భరించలేకనే జగన్ కడుపు మంటతో రగిలిపోతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షకీలా దస్తగిరి, పీవీ సురేష్ బాబు, నాగూర్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రవాసాంధ్రులు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- విశ్రాంత ఏఎస్పీ కాళహస్తి సత్యనారాయణ



విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ప్రవాసాంధ్రులు రాష్ట్రం లో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఏపీ ఎన్ఆర్‌టీ డైరెక్టర్ కానూరు శేషుబాబు పిలుపునిచ్చారు. గుంటూరు గార్డెన్స్ సెంటర్‌లోని సత్య ఇన్వెస్టిగేషన్, సెక్యూరిటీ సర్వీసెస్ కార్యాలయంలో బుధవారం ఎన్ఆర్ఐ శేషుబాబును విశ్రాంత ఏఎస్పి, సత్య ఇన్‌స్టిట్యూషన్ సెక్యూరిటీ సర్వీసెస్ అధినేత కాళహస్తి సత్యనారాయణ శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రవాసాంధ్రులు వారి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. పాఠశాలలు, తాగునీరు, విద్యుత్తు, వైద్య, విద్య రంగాలలో ఎన్నారైలు చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన్మభూమి, ఏఐ సాంకేతికపరమైన అంశాలలో సహకరించాలన్నారు. ఏపీ ఎన్ఆర్‌టీ డైరెక్టర్ శేషుబాబు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులు తమ సొంత గ్రామాలను దత్తత తీసుకునే విధంగా ఏపీ ఎన్ఆర్‌టి కృషి చేస్తుందన్నారు. కానూరి శేషుబాబును కాళహస్తి సత్యనారాయణ, కార్యాలయం మేనేజర్ నడింపల్లి సాయి, లిడియా పుష్ప గుచ్ఛమిచ్చి సత్కరించారు.

సిండికేట్‌పై చర్యలు తీసుకోవాలి: లక్ష్మణరెడ్డి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : చిత్తూరు మామిడి రైతులను దగా చేసిన సిండికేట్‌పై చర్యలు తీసుకోవాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిత్తూరు తోతాపురి మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలు కిలో 8 రూపాయలకి కొనాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కిలోకు రూ.4 సబ్సిడీ ఇస్తుందని ప్రకటించినా గుజ్జు ఫ్యాక్టరీల యజమానులు ఏ ఒక్కరూ 8 రూపాయల చొప్పున కొనకుండా సిండికేట్‌గా మారి కిలో 2 రూపాయలు నుండి 4 రూపాయల లోపే కొనుగోలు చేసి 75 వేల మంది తోతాపురి మామిడి రైతులను దోపిడి చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సిండికేట్‌పై చర్యలు చేపట్టి ప్రతి మామిడి రైతుకు గుజ్జు ఫ్యాక్టరీల యజమానుల నుండి వారు రైతుల నుండి కొన్న మామిడి కిలో 8 రూపాయల చొప్పున లెక్క గట్టి ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కిలోకు 4 రూపాయల సబ్సిడీని ఆయా రైతుల ఎకౌంట్‌లో వెంటనే వేయాలని, దళారీలను నిరోధించి మామిడి మార్కెట్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. వ్యాపారస్తుల మధ్య పోటీని పెంచడానికి ఇతర రాష్ట్రాల వ్యాపారవేత్తలను ఆహ్వానించాలని, స్థానిక రాజకీయ నేతలే గుజ్జు ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసి రాజకీయాలకు అతీతంగా సిండికేట్‌గా మారి రైతులను దోపిడీ చేయడాన్ని, నివారించడానికి ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారస్తులను రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఆహ్వానించాలన్నారు. 5 లక్షల టన్నులకు పైగా తోతాపూరి మామిడి ఉత్పత్తి కాగా 4.10 లక్షల టన్నుల మామిడి కిలో రూ.4 లోపు ధరకే అమ్ముడు పోవడం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు. మే మొదటి వారం నుండి మామిడి కొనుగోలు ప్రారంభించి ప్రభుత్వం నిర్ణయించిన రూ.8 ధరకు కొంటే ఏ రైతు నష్టపోడని తెలిపారు.

వైసీపీ ఉగ్రవాదుల పార్టీ : ఏపీ ఐడీసీ చైర్మన్ దేగల



విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ఒక మహిళా ఎమ్మెల్యేపై ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉన్నత న్యాయస్థానాలు సైతం తప్పు పట్టాయి, కానీ జగన్ రెడ్డి మాత్రం ఇంతవరకు స్పందించకుండా ప్రసన్నకుమార్ రెడ్డిని వెనకేసుకు రావడం దేనికి సంకేతం అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ ప్రశ్నించారు. బుధవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రప్పా రప్పా నరికేయమని పిలుపునిచ్చిన నేతలను, చీకట్లో కన్ను కొట్టి లోపు లేపేయాలి, నరికితే తప్పేంటి అని చెప్పిన నేతలను, మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన నేతలను జగన్ రెడ్డి సమర్థించడం సిగ్గుచేటన్నారు. వైసీపీ పార్టీ ఉగ్రవాదుల పార్టీగా మారిందని, రాష్ట్రంలో ప్రశాంత వాతావరణానికి ఆటంకం కలిగిస్తూ..అలజడి సృష్టిస్తూ..రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలనే కుట్రలో భాగంగానే వైసీపీ నేతలు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జగన్ రెడ్డి మద్దతుతోనే వైసీపీ నేతలు మహిళల పట్ల పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. వెంటనే జగన్ రెడ్డి యావత్ మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను సంకరజాతి అని సజ్జల, వేశ్యలని మరొక నేత నిస్సిగ్గుగా అవమానించినా జగన్ రెడ్డి వారిని సమర్థించడం హేయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలు చేస్తూ, వ్యక్తిత్వ హననానికి పాల్పడడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు.

మార్కెట్ యార్డ్‌లో తొలి సమావేశం

విశాలాంధ్ర - దుగ్గి రాల : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, ముఖ్యంగా ప్రజల సమస్యలను గుర్తించి పరి పాలన చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉన్నాం ఝాన్సీ రాణి తెలిపారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం కమిటీ పాలకవర్గ తొలి సమా వేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో చైర్మన్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ తమకు మార్కెట్ కమిటీ చైర్మన్గా అవ కాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీ అనిత మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సుపరిపాలన అందిస్తున్నారని చెప్పారు. దుగ్గిరాల మండలం లో రోడ్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ యార్డులో రైతులు హమాలీలు సమస్యలను గుర్తించి వాటి పరిష్కరించాలని కోరారు. ఆన్లైన్ విధానం వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం గుర్తించి రైతులకు మేలు జరిగే విధంగా చూడాలని కోరారు. అనంతరం యార్డ్ డైరెక్టర్లను సాల్వాలతో చైర్మన్ జాన్సీరాణి సత్కరించారు. పాలకవర్గ సమా వేశంలో కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి జే వి సుబ్బారావు,వైస్ చైర్మన్ రవికిషోర్, మాజీ ఎంపీపీ శ్రీకృష్ణ ప్రసాద్, పార్టీ అధ్యక్షురాలు శ్రీ అనిత, డైరెక్టర్ జోగేంద్ర ప్రసాద్, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

కోర్టు భవనాలలో మీడియేషన్ విభాగం ప్రారంభం

విశాలాంధ్ర - గురజాల : గురజాల కోర్టు భవనాలలో మీడియేషన్ (మధ్యవర్తిత్వం) విభాగంను బుధవారం ప్రారంభించారు. మధ్యవర్తిత్వం-దేశం కోసంలో భాగంగా 90 రోజుల అవగాహన, ప్రచార కార్యక్రమం జరుగుతుంది. కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులు త్వరితగతిన పూర్తి చేసుకొనుటకు మీడియేషన్‌ను ఉపయోగించుకోవాలని కక్షిదారులను కోరారు. దీనివలన ఇరుపక్షాలకు న్యాయం అందుబాటులోకి వస్తుందన్నారు. అనంతరం కోర్టు ఆవరణ నుంచి జడ్జితో న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు, కోర్టు సిబ్బందితో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ప్రచార ర్యాలీ చేపట్టారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు చీతిరాల కోటేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, బీఎన్వీ, హనుమంతరావు, కె.నాగార్జున, కె.హరి సత్యనారాయణ, ఎం.శ్రీనివాస్ రెడ్డి, బి.వీరభద్రుడు, షేక్ జానీ భాష, కె.ప్రభుదాసు, ఏ.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ, జె.చెన్నకేశవరావు, జ్ఞానసుందరి, ఎన్.శ్యామలాదేవి, సీఐ ఏ.భాస్కరరావు, ఎస్ఐ వినోద్ కుమార్, లీగల్ వలంటీర్, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు. కక్షిదారులకు కరపత్రాలు అందజేశారు.

పొగాకు సాగు వద్దు

విశాలాంధ్ర - యద్దపాడు : మండ లంలోని లింగారా పాలెం, సొలస గ్రామ లలో బుధవారం నిర్వ హించిన పొలం పిలు స్తుంది కార్యక్రమంలో యద్ద పాడు వ్యవసాయ శాఖాధికారి ఏ.హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ ఏడాది పొగాకు సాగు చేయవద్దని రైతులకు సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఎలా పొందాలో, వ్యవసాయం లాభ సాటిగా చేసుకొనుటకు తగు సూచనలు సలహాలు ఇస్తూ ఈ సీజన్ ఖరీఫ్‌లో వేయదలచిన పత్తి, మొక్కజొన్న, కందులు వివిధ రకాల పంటలలో పాటించవలసిన మెలకువలు, సేంద్రియ వ్యవసాయం గురించి వివరించారు. పంట నష్టం జరిగితే తద్వారా ఇన్సూరెన్స్ వర్తిస్తుందని రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఈఓలు జీవన్ నాయక్, ప్రసన్న కుమార్, గ్రామ వ్యవసాయ సహకులు వినయ్‌కుమార్, గోపి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

'సిప్లెక్స్'తో యువతి ప్రాణాలు నిలిపిన కిమ్స్ శిఖర వైద్యులు

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : లివర్ ఫెయిల్యూర్ పరిస్థితిని ఎదుర్కొంటున్న ఓ యువతికి సిప్లెక్స్ (సెంట్రిఫ్యూగల్ ప్లాస్మా ఎక్స్‌చేంజ్)అనే ప్రత్యేకమైన బ్లడ్ ప్యూరిఫికేషన్ చికిత్స ద్వారా కిమ్స్ శిఖర వైద్యులు ప్రాణాన్ని నిలిపారు. కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్యులు తెలిపిన వివరాల మేరకు వ్యక్తిగత కారణాల వల్ల ఇరవై ఐదేళ్ల యువతి ఎలుకల మందు తాగింది. దీంతో ఆయువతి పేరెంట్స్ ఈ నెల 12వ తేదీన గుంటూరు లోని కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. అక్కడి వైద్యులు ఆయువతికి పరీక్షలు చేయగా తీవ్ర మైన లివర్ డ్యామేజ్ లక్షణాలను కనుగొన్నారు. బిల్‌రూబిన్, ఐఎన్ఆర్ బాగా పెరగటం, లివర్ ఎంజైమ్‌లు చాలా ఎక్కువగా ఉండటాన్ని తెలుసుకున్నారు. అనంతరం మం దులు, సపో ర్టీవ్ కేర్ ఇచ్చినా ఆ యువతి పరిస్థితి మరింత క్షీణించింది. దీని ఆధారంగా లివర్ ఫెయిల్యూర్‌కు దారితీసే పరిస్థితి రావచ్చని వైద్యులు నిర్ధారణకు వచ్చారు. లివర్ ట్రాన్స్ ఫ్లాంట్ తక్షణమే సాధ్యంకాకపోవటంతో కిమ్స్ శిఖర వైద్యులు సెంట్రిఫ్యూగల్ ప్లాస్మా ఎక్స్‌ఛేంజ్ (సిప్లెక్స్) అనే ప్రత్యేకమైన బ్లడ్ ప్యూరిఫికేషన్ చికిత్సను అందించారు. దీంతో ఆ యువతి ప్రాణాలు మెరుగుపడ్డాయి. నాలు గు సెషన్లు సిప్లెక్స్ చికిత్స చేసిన తరువాత లివర్ ఫంక్షన్ పరీక్షలు సాధారణ స్థితికి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆ యువతిని డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు తెలిపారు. సిప్లెక్స్ అనేది ఒక ఆధునిక థెరప్యూటిక్ ప్లాస్మ మార్పిడి పద్దతి అని, ఇది రక్తంలోని హానికర టాక్సిన్స్ సాధా రణ పద్దతుల కన్నా వేగంగా సమర్ధవంతంగా తొలగిస్తుందని వైద్యులు, పేర్కొన్నారు. ముఖ్యంగా పెద్ద మాలిక్యూల్స్ తొలగించి లివర్‌లో సూక్ష్మ రక్త ప్రసరణను మెరుగుపరచటంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. టెరిమో స్పెక్ట్రా ఆప్టియా అనే సెంట్రిఫ్యూగల్ మెషిన్ ద్వారా రోగి ప్లాస్మాను వేరు చేసి కొత్త ప్లాస్మా లేదా మార్పిడి ద్రావ ణంతో భర్తీ చేయటం జరుగుతుందని, ఇది లివర్ పని తీరును మెరుగుపర్చడంలో, వాపు తగ్గించడంలో, ఇతర సంక్లిష్టతలు నివారిం చడంలో సహాయపడుతుందని తెలిపారు. లివర్ డ్యామేజ్ అయిన 72 గంటల లోపల కోమా ప్రారంభమయ్యే ముందు సిప్లెక్స్ ప్రారంభిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని, ఆలస్యం చేస్తే మరణ ప్రమాదం పెరుగుతుందన్నారు. అక్యూట్ లివర్ ఫెయిల్యూర్, డ్రగ్ ఇండ్యూస్డ్ లివర్ ఇంజ్యూరీ, ఆల్కహాలిక్ హెపటైటిస్ లేదా ఎలకల మందు త్రాగడం వంటి పరిస్థితులలో ట్రాన్స్‌ప్లాంట్ సాధ్యం కానప్పుడు సిప్లెక్స్ ఒక 'బ్రిడ్జ్'గా పని చేస్తుంది. అటువంటి అధునాతన చికిత్సలు ఇప్పుడు గుంటూరు పెద కాకాని రోడ్డులో ఉన్న కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని, ఆ అధునాతన చికిత్సలు సద్వినియోగం చేసుకోవాలని కిమ్స్ శిఖర వైద్యులు పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళతాం

విశాలాంధ్ర - తెనాలి : రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళుతున్నట్టు సినీ దర్శకుడు దిలీప్‌రాజా బుధవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. కూటమి ప్రభుత్వ పాలనపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నట్లు, ఇందులో భాగంగా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కలుగజేయడానికి ప్రచార చిత్రాల చిత్రీకరణ చేస్తున్నట్లు తెలిపారు. కూటమి పాలనలో భాగస్వామ్యమున్న బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు ప్రజాక్షేత్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా స్పష్టంగా చూపిస్తున్నామని చెప్పారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ బిజెపి నూనత సారధి మాధవ్‌తో చర్చించామని, ఆయన సూచనల మేరకు ఏపి పథకాలకు ప్రచారం అవసరమో ఆయా సంక్షేమ పథకాలను చిత్రీకరించి సినిమా థియేటర్లలో ప్రదర్శిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇందులో సినీ నటీ నటులు నటిస్తున్నట్లు, పూర్తిగా షూటింగ్ ఆంధ్రప్రదేశ్ లొకేషన్లలో చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్‌తో జరిగిన చర్చలలో మా-ఏపి సభ్యులు మిలటరీ ప్రసాద్, మోటూరి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

22న గుంటూరు పశ్చిమలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సహకారంతో ఈ నెల 22వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళాకు సంబందించిన పోస్టర్ ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి, స్కిల్ డెవల ప్మెంట్ అధికారి సంజీవ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన హామీ మేరకు మెగా డియస్సి నోటిఫికేషన్ ఇచ్చారని, అదే విధముగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల్లో భాగంగా 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా ఏపీ స్కిల్ డెవెలప్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బ్రాడీపేట 3వ లైన్ మాస్టర్ మైండ్స్ క్యాంపస్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించబోతున్నాము. ఈ జాబ్ మేళాకు సుమారు 24 కంపెనీలు రాబోతున్నాయి. 10వ తరగతి నుండి పీజీ చదువుకున్న యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ జాబ్ మేళాకు నెక్స్ జెన్, అపెక్స్, టాటా, ఆదిత్య బిర్లా, మెడ్ ప్లస్, జాయ్ అలూకాస్, వరుణ్ గ్రూప్, మాస్టర్ మైండ్స్, క్లేవాంట్, ముత్తూట్ ఫైనాన్స్, అపోలో ఫార్మసీ తదితర కంపెనీలు రాబోతున్నాయి. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతి నిరుద్యోగ యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు.

హిందూ ఫార్మసిలో 'టైఫాయిడ్ వ్యాక్సిన్'పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : స్థానిక హిందూ ఫార్మసి కళాశాలలో ఫార్మాస్యూటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ విభాగం వారు 'టైఫాయిడ్ వ్యాక్సిన్'పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి నాగభూషణం తెలిపారు. ఈ మేరకు బుధవారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన భారత్ బయోటెక్ ఏరియా సేల్స్ మేనేజర్ రామ కృష్ణ తాము నూతనంగా ప్రవేశపెట్టిన టైఫాయిడ్ వ్యాక్సిన్ గురించి అవగాహన కల్పించారు. ప్రపంచంలో ప్రతి సంవత్సరం 4.5 మిలియన్ టైఫాయిడ్ కేసులు వస్తున్నాయని, వారిలో 1,10, 000 మంది టైఫాయిడ్ బారినపడి చనిపోతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ తెలిపినట్లు ఆయన చెప్పారు. భారత్ బయోటెక్ సంస్థకు చెందిన డాక్టర్ కృష్ణ ఎల్లా పర్యవేక్షణలో తయారు చేసిన టైఫాయిడ్ వ్యాక్సిన్ తీసుకోవడం వలన టైఫాయిడ్‌ను నివారించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, బయోటెక్నాలజీ విభాగం హెచ్ఓడీ డాక్టర్ జె.శివజ్యోతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జవహర్‌బాబు, రెగ్యులేటరీ అఫైర్స్ విభాగం అధ్యాపకులు మద్ది బీనాదేవి, రామకృష్ణ, తదితర అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పుటూరి మురళి కృష్ణకు సత్కారం

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఉద్యోగస్తుల సంఘం మాజీ అధ్యక్షులు ఉప్పుటూరి మురళీ కృష్ణ రిటైర్మెంట్ ఫంక్షన్ గుం టూరు స్థానిక బండ్లమూడి గార్డెన్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహా రావు వారి ప్రతినిధి బృందం మురళీకృష్ణ కి చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఉప్పుటూరి మురళీకృష్ణ ఉద్యోగం ప్రారంభం నుంచి రిటైర్మెంట్ అయ్యేవరకు ఎక్కడ మచ్చ లేకుండా నిజాయితీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. సమైకాంధ్ర ఉద్యమంలో సచివాలయం ఉద్యోగ సంఘం నుంచి కీలకపాత్ర వహించారని పేర్కొన్నారు.

కార్లు డీ... డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - తాడికొండ : ఎదురెదురుగా వస్తున్న కార్లు ఢీకొని డ్రైవర్ మృతి చెందాడు. తాడికొండ ఎస్సై జత్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ యనమలకుదురుకు చెందిన తాడంక నరేంద్రబాబు(45) అనే వ్యక్తి గుంటూరు వైపు నుంచి అమరావతి వైపు కారులో వెళుతున్నాడు. అదే సందర్భంలో అమరావతి వైపు నుంచి గుంటూరు వస్తున్న మరో కారు నిడుముక్కల కళా జ్యోతి సమీపంలో ఎదురెదురుగా బలంగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో నరేంద్రబాబు అక్కడికక్కడే మరణించాడు. అమరావతి వైపు నుంచి వస్తున్న మరో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. నరేంద్రబాబు మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై బుధవారం తెలిపారు.

స్పెషల్ శానిటేషన్ వర్క్

విశాలాంధ్ర - తెనాలి : తెనాలి పుర పాలక సంఘ పరిధిలో జరుగుతున్న మెయిన్ డ్రైవ్ స్పెషల్ శానిటేషన్ వర్క్‌లో భాగంగా బుధవారం తెనాలి 33వ వార్డులో స్పెషల్ శానిటేషన్ వర్క్ పనులు నిర్వహించారు. ఈ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్ పర్యవేక్షించారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బందిని అక్కడ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజ లకు ఆరోగ్య సూత్రాలను తెలియజేస్తూ సిబ్బంది వీధులు పరిశుభ్రంగా వుండే విధంగా చూడాలని చెప్పారు. మున్సి పల్ అధికారులకు శానిటేషన్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు కౌన్సిలర్ మువ్వా ఏసుబాబు, టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివ రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సేఫ్ జోన్ ప్రోగ్రాం నిర్వహించిన సీఐ

విశాలాంధ్ర - పొన్నూరు : పొన్నూరు పట్టణ సిఐ ఎల్ వీరా నాయక్ మంగళ వారం ఆపరేషన్ సేఫ్ జోన్ ప్రోగ్రాం లో భాగంగా విద్యాసంస్థలు పరిసర ప్రాంతాల దగ్గర ఉన్న బడ్డీ దుకాణాలు, కిరాణా షాపులను తనిఖీలు నిర్వహించారు. టొబాకో ఉత్పత్తులు అమ్ముతున్న 15మంది పై కేసులు నమోదు చేసి, రూ.3వేల అపరాధ రుసుం విధించారు. కళాశాలల వద్ద ఈవిటీజింగ్ పాల్పడిన వారిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహించారు.

IN THE COURT OF THE II ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION) NUZVID
O.S.NO.333 /2023
Ayyala Suneel Raja and another
Petitioners / Plaintiffs
Vs
Ayyala Ramakrishna and 6 others
Respondents / Defendants
Respondent No.4:
Muddana Vamsi, S/o Ramanjaneya Swamy,
R/o D.No, 402, 6/3rd lane,
SVS colony, Guntur city, Guntur district.
NOTICE
Please take notice that the above said matter is posted to **11-08-2025 at 10.30** hours before the Hon'ble **II ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION), NUZVID** for the appearance of the above-named 4th Defendant/respondent either in person or through their counsel to submit an answer to the claim of plaintiffs in suit and also in IA. **No.506/2023.** If you fail to appear as said the matter would be decided in your absence as per law.
K.V.K.Vikram Kumar
Advocate for the Plaintiff
Nuzivid- 521201

CHANGE OF NAME
I, **PAVAN KUMAR PASUPULETI**, S/o. **Koteswara Rao Pasupuleti**, Resident of Door No: 26-12-35/1, Augustus Compound, Nagarampalem, Guntur - 522004, Guntur District, A.P. I have changed my minor daughter's (Age:13 years) name from **KOMALLA SAI SRI** alias **KOMALLA NAINIKA** to **NAINIKA PASUPULETI**. Hereafter she will be called as **NAINIKA PASUPULETI** (New Name).

లింకు దస్తావేజు పోయినది
గుంటూరు సిటి, కొత్తపేట కాపురస్తులు వెంకటేశ్వర్ రావు గారి కుమారుడు **చదలవాడ మల్లిఖార్జున్‌రావు** అలియాస్ **మొహమ్మద్ సిరాజుద్దీన్** (సెల్ : 94410 65446) అను నేను తెలియజేయునది-
నా పేరిటకు గుంటూరు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన దఖలు దస్తావేజు నెం.8700/1997 నకు లింకు దస్తావేజు అయిన ద.నెం. 1587/1975 (గుంటూరు ఎస్ఆర్ఓ) ఒరిజినల్‌ను ది.15-06-2025న పల్నాడు జిల్లా, యడ్లపాడులోని ఫొటోస్టాట్ సెంటర్ వద్ద పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి
నేను, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కృష్ణనగర్ బ్రాంచి మేనేజరు, తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ నందు ఋణము పొందిన రెడ్డెం శివ శంకర రెడ్డి, తండ్రి: లక్ష్మీ నరసారెడ్డి గారి పేరిట ది.19-07-2000న శ్రీ గుంటూరు రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.6504/2000రు గల ఒరిజినల్ దస్తావేజు బ్యాంక్ శాఖ యొక్క కార్యాలయమును పట్టాభిపురం నుండి కృష్ణనగర్ 2వ లైనుకు మార్చుచుండగా ఎక్కడో పోయినది. సదరు దస్తావేజు కోసం ఎంత వెతికిననూ ఎటువంటి ప్రయోజనం లేదు. పైన పేర్కొనబడిన దస్తావేజు ఎవరికైననూ దొరికిన ఎడల ఈ దిగువ చిరునామా నందు తెలియజేయగలరు.
బ్రాంచి మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కృష్ణనగర్ బ్రాంచి, 2వలైను, 1వ అడ్డరోడ్డు, కృష్ణనగర్, గుంటూరు.

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
HMOP No. 85 / 2024
బిట్వీన్ :
మహంకాళి శంకర రావు ...పిటీషనర్
మరియు
మహంకాళి...మంజుల వెంకటేశ్వరమ్మ
...రెస్పాండెంటు
టు:
మహంకాళి@మంజుల వెంకటేశ్వరమ్మ,W/o. శంకరరావు, హిందువు, వయస్సు:31సం॥లు, R/o.వెటరినరీ హాస్పిటల్ వెనుక, పాత మాచర్ల, మాచర్ల (మం), పల్నాడుజిల్లా.
యీ నెంబరు పిటీషన్‌ను, పిటీషనరు విడాకుల నిమిత్తము దాఖలు చేసి యున్నాడు. సదరు ఓ.పి.లో మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. **31-07-2025**వ తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది: 31-07-2025
షేక్. జానీ బాషా,
పిటీషనరు తరపు అడ్వకేట్, గురజాల.

LOSS OF PASSPORT
I, **VANGALA SRAVANI** D/o. **Vangala Srinivasa Reddy**, Resident of Door No: 4-8-111/2, Sakethapuram Street, Koritepadu, Guntur, Guntur District, A.P. I lost the original Passport No.**W3830668**, while I was traveling from my house to Arundelpet, Guntur for xerox on **10-07-2025** by two-wheeler. If anybody finds it, please inform me.
Cell: 8519954903

పీఎఫ్ చెక్కులు ఇప్పించండి: కోట మాల్యాద్రి

విశాలాంధ్ర – గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థలోని ప్రజారోగ్య విభాగం, ఇతర విభాగాలలో పనిచేస్తూ 2025 జూన్‌లో రిటైర్డ్ అయిన పర్మినెంట్ కార్మికులకు ఇంతవరకు పీఎఫ్ చెక్‌లు అందించలేదని, వెంటనే ఇప్పించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. ఈ మేరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ గతంలో రిటైర్డ్ అయిన పర్మినెంట్ కార్మికులకు రిటైర్డ్ అయిన రోజున పీఎఫ్ చెక్కు ఇవ్వడంతో పాటు వారికి కౌన్సిల్ సమావేశ మందిరంలో వారి కుటుంబ సమేతంగా సన్మానం చేసేవారని గుర్తుచేశారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు వారికి పీఎఫ్ చెక్కులు అందజేయలేదన్నారు. తక్షణమే పీఎఫ్ చెక్కులు అందజేయడంతో పాటు గతంలో లాగే ప్రతి సంవత్సరం రిటైర్డ్ అయిన కార్మికులకు రిటైర్డ్ అయిన రోజున కౌన్సిల్ హాలులో సన్మానం చేసి చెక్కు అధికారులు ద్వారా ఇచ్చే ఆనవాయితీని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డుకు మహర్దశ

- షాపింగ్ కాంప్లెక్స్‌కు రూ.2.7 కోట్లు నిధులు మంజూరు



విశాలాంధ్ర – మాచర్ల : మాచర్ల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరయ్యాయి. దీంతో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ పనులు త్వరలో ప్రారం భం కానున్నాయి. మార్కెట్ యార్డ్ ఆవరణ లో గుంటూరు ప్రధాన రహదారికి పక్కన ఉన్న ప్రధాన ద్వారం ఇరుపక్కలా నూతనంగా 24 కమర్షియల్ షాపుల నిర్మా ణాలకు రూ.2.7 కోట్లు నిధులను కేటాయిస్తూ ఏపీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయసునీత బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు కావడంతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సం వత్సర కాలంలోనే మాచర్లకు సీఎం చంద్రబాబు భారీగా నిధులు మం జూరు చేశారన్నారు. యార్డ్‌కు మంజూరైన నిధులతో త్వరలో యార్డ్ అభివృద్ధి పను లకు నాయకులతో శంకుస్థాపన చేయించనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌కు సన్మానం

విశాలాంధ్ర – పొన్నూరు : సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో పాల్గొనడానికి బుధవారం చేబ్రోలు గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను పొన్నూరు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ జాఫర్, ప్రత్తిపాడు అధ్యక్షులు పరుచూరి బాజీ, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

విశాలాంధ్ర – పెదనందిపాడు : మండల పరిధిలోని ఉప్పలపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం ఎంఈఓ(2) పి.జాకబ్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు అందించవలసిన ఆహార పదార్థాలను అందించాలని ప్రధానోపాధ్యాయుడు నజీర్ అహ్మద్‌కు సూచించారు.

పేదలకు ఇళ్ల పట్టాలు, టిడ్కో ఇళ్ల మంజూరుకు

ప్రణాళికలు సిద్ధం చేయండి : కలెక్టర్ నాగలక్ష్మి

- కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

విశాలాంధ్ర – గుంటూరు కలెక్టరేట్ : మంగళగిరి నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలకు త్వరలో శాశ్వత ఇళ్ల పట్టాలు, టిడ్కో ఇళ్ల మంజూరు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. కలక్టరేట్‌లోని మినీ ఎస్ఆర్ శంకరన్ హాల్‌లో మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహతో కలసి అధికారులతో బుధవారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంగళగిరి నియోజక వర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న పేద వారికి రాష్ట్ర విద్య, ఐటీ ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించినందున దేవాదాయ, ఆర్ అండ్ బీ, జిల్లా పరిషత్, మున్సిపల్, రైల్వే శాఖల అధికారులు సమన్వయంతో ఆగస్టు నాటికి ఇళ్ల పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజక వర్గ పరిధిలో ఇల్లు లేని పేదవారి కోసం టిడ్కో గృహ సముదాయల నిర్మాణం కోసం స్థల సేకరణ చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న టిడ్కో గృహ సముదాయల వద్ద ఉన్న పార్క్‌ను అభివృద్ధి చేయాలని ఎంటీఎంసీ అధికారులకు సూచించారు. ఎంటీఎంసీ పరిధిలో సమీకృత అండర్ డ్రైనేజ్ పనులు త్వరలో ప్రారంభించే చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులైన కూరగాయలు, పూలు, పండ్ల మార్కెట్లు, చేపల మార్కెట్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు. స్థలాలకు సంబంధించి కోర్టుల పరిధిలో ఉన్న అంశాలను త్వరలో పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, డీఆర్ఓ ఎన్.ఎస్‌కే ఖాజావలి, జెడ్పీ సీఈఓ జ్యోతిబసు, పీడీ హౌసింగ్ ప్రసాద్, ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాష, సిటి ప్లానర్ అశోక్, ఆర్ అండ్ బీ, దేవాదాయ, మున్సిపల్, రైల్వే శాఖల అధికారులు పాల్గొన్నారు.

జొన్నలు కొనుగోలు పేరుతో టోకరా

- పలువురు రైతులు ఆవేదన
- న్యాయం చేయాలంటూ వేడుకోలు

విశాలాంధ్ర – మంగళగిరి : తమ వద్ద మొక్కజొన్న, జొన్నలు కొనుగోలు చేసిన తెనాలికి చెందిన వ్యాపారులు గోగినేని సత్యనారాయణ, కుమారుడు గోగినేని శ్రీకాంత్‌లు మోసగించారని పలువురు రైతులు వాపోయారు. రూ.3.74 కోట్లు విలువ చేసే సరుకును దుగ్గిరాల వేర్ హౌస్‌లో ఉంచి, అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా అడ్డుకున్నట్లు తెలిపారు. ఇదే విషయమై బుధవారం మంగళగిరి గ్రామీణ పోలీసులను సంప్రదించేందుకు వచ్చిన బాధిత రైతులు మీడియాతో మాట్లాడారు. బాపట్ల జిల్లా చావలికి చెందిన గుడిపాటి సురేష్ మాట్లాడుతూ తాము కష్టపడి సంపాదించుకున్న మొక్కజొన్న, జొన్నలను తీసుకొని డబ్బులు ఇవ్వకుండా రెండేళ్లుగా తమను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాలకు చెందిన ఎన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ తెనాలికి చెందిన గోగినేని సత్యనారాయణ, శ్రీకాంత్‌లు లక్షల రూపాయలు విలువచేసే మొక్కజొన్న, జొన్న సరుకును తీసుకొని డబ్బులు చెల్లించటం లేదని తెలిపారు. అదేమిటని అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. పది మంది రైతుల వద్ద నుంచి రూ.కోటి విలువ చేసే సరుకును తీసుకొని డబ్బులు చెల్లించకుండా మోసం చేశారని తెలిపారు. ఇదే విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ, పోలీసు ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. బాపట్ల జిల్లా పెరవలికి చెందిన వైవీ సత్యనారాయణ మాట్లాడుతూ సరుకును తమ వద్ద నుంచి తీసుకొని మోసగించిన ఇరువురిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని లేదంటే ఆత్మహత్య తప్ప వేరొక ప్రత్యామ్నాయం లేదని వాపోయారు.

మట్కా నిర్వాహకులు అరెస్ట్

విశాలాంధ్ర – పొన్నూరు : పొన్నూరు పట్టణంలో మంగళవారం అర్బన్ సీఐ వీరా నాయక్ సిబ్బందితో కలిసి ఎస్పిపి రోడ్డులో జట్కా మట్కా నిర్వహిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నగదును స్వాధీన పరుచుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి త్వరలో కోర్టుకు హాజరు పరుస్తానని మీడియాకు తెలిపారు. పట్టణ పరిధిలో ఎవరైనా మద్యం, మట్కా అక్రమ మద్యం, రేషన్ బియ్యం తరలిస్తే చర్యలు చేపడతానని హెచ్చరించారు.

వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర – గురజాల : గురజాలలో వ్యవసాయ శాఖ విజిలెన్స్ విభాగం విత్తనాల షాపులను ఆకస్మిక తనిఖీలను బుధవారం జరిపింది. స్థానిక గుంటూరు రోడ్డు, కారంపూడి రోడ్డు, మెయిన్ బజార్‌లో, గాంధీ బొమ్మ రహదారిలో జరిపిన తనిఖీలలో పర్మిషన్ సర్టిఫికెట్ (పిసి) లేని కారణంగా 1కోటి 33 లక్షల రూపాయల స్టాక్ ను అమ్మకమునకు నిలుపుదల చేశారు. సిఐ అపర్ణ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి, నిర్దేశ ధరకు మించి విక్రయించరాదన్నారు. అధిక ధరలకు అమ్మకం గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమీషనరేట్ సహాయ సంచాలకులు కె. కన్నయ్య, మండల వ్యవసాయ అధికారి ఏ. పుల్లారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యూచర్ ఇండియా ఫౌండేషన్ 2040లో 'సుమేధ' విద్యార్థులు

విశాలాంధ్ర – గుంటూరు సిటీ : కొత్తపేటలోని 'మా' అడ్వాన్సుడ్ డయాగ్నొస్టిక్ సెంటర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యూచర్ ఇండియా ఫౌండేషన్ 2040 అనే కార్యక్రమంలో స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్ విద్యార్థులు బుధవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 'మా' అడ్వాన్సుడ్ డయాగ్నొస్టిక్ సెంటర్ అధిపతి డాక్టర్ మండపల్లి ఆది నారాయణ మానవ అవయవాల పనితీరు, గర్భస్థ శిశువు కదలికలు అలాగే సిటీ స్కాన్, ఎమ్ఆర్ఐ, అల్ట్రాసౌండ్ మొదలగు మిషనరీ పనితీరులను 9,10 తరగతుల విద్యార్థులకు వివరించారు. దేశం అభివృద్ధి చెందాలంటే నూతన ఆవిష్కరణలను నెలకొల్పే విధంగా విద్యార్థులను తయారు చేయాలన్నారు. సుమేధ హైస్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఫ్యూచర్ ఇండియా ఫౌండేషన్ వారికి, డాక్టర్ ఆదినారాయణ, కార్యక్రమ రూపకర్త వినయ్‌కి ధన్యవాదాలు తెలియజేస్తూ విద్యార్థులందరిని మంచి భావి, భారత పౌరులుగా తీర్చి దిద్దటానికి మా వంతు ప్రయత్నం తప్పనిసరిగా ఉంటుందని తెలియజేసారు. స్కాన్ సెంటర్ లోని ప్రతి విభాగాన్ని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్షలు, ఎక్స్‌రేలు, అన్ని రకముల డయాగ్నొస్టిక్ పరికరాలను వాటి పనితీరును తెలుసుకున్నారు.

కియా తొలి స్వదేశీ తయారీ కియా కారెన్స్ క్లావిస్ ఈవీ ఆవిష్కరణ

విశాలాంధ్ర- విజయవాడ: ప్రముఖ మాస్ ప్రీమియం ఆటోమేకర్ అయిన కియా ఇండియా, ఈరోజు తన మొట్టమొదటి మేడ్ ఇన్ ఇండియా ఎలక్ట్రిక్ వాహనం, కారెన్స్ క్లావిస్ ఈవీ ని విడుదల చేసింది. దీని ధర రూ. 17.99 లక్షల నుండి ప్రారంభమవుతుంది. కాబోయే ఈవీ కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన కారెన్స్ క్లావిస్ ఈవీ, స్థోమత విషయంలో రాజీ పడకుండా స్థలం, తెలివితేటలు, సరళత్వం ప్రత్యేకమైన మిశ్రమాన్ని అందిస్తుం ది. స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో సుదీర్ఘ రోడ్ ట్రిప్ అయినా, త్వరిత వారాంతపు విహారయాత్ర అయినా, లేదా సాధారణ నగర ప్రయాణం అయినా, కారెన్స్ క్లావిస్ ఈవీ అన్నింటినీ సులభంగా నిర్వహించడానికి నిర్మించబడింది. దీని సమగ్ర డిజైన్, సాటిలేని పనితీరు ఎంపిక చేసిన కొద్దిమందికి మించి ఎలక్ట్రిక్ మొబిలిటీని అందరికీ అందించాలనే కియా ఆశయాన్ని ప్రతిబింబిస్తుంది, ఇది తెలివైన, పర్యావరణ అనుకూల, మరింత ఆచరణాత్మక డ్రైవింగ్ అనుభవాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికీ వాహనంగా మారుతుంది. ఈ ప్రకటనపై కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గ్వాంగు లీ మాట్లాడుతూ, "ఆవిష్కరణ, సుస్థిరత్వం, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల అవసరాలను లోతుగా అర్థం చేసుకోవడం ద్వారా ఎలక్ట్రిక్ మొబిలిటీ భవిష్యత్తును నడిపించడానికి మేం కట్టుబడి ఉన్నాం అన్నారు. సంవత్సరాలుగా, మేం బలమైన ప్రపంచ ఈవీ పోర్ట్‌ఫోలియోను నిర్మించాం. ఆ నైపుణ్యాన్ని భారతదేశానికి తీసుకురావడానికి గర్విస్తున్నాం అన్నారు. కారెన్స్ క్లావిస్ ఈవీ ఈ ప్రయాణంలో తదుపరి దశను సూచిస్తుంది. ఇది మూడు ప్రధాన స్తంభాలపై నిర్మించబడిందని, నిరూపితమైన ప్రపంచ ఈవీ సాంకేతి కత, డ్రైవింగ్ అనుభవాన్ని సులభతరం చేసే అధునాతన లక్షణాలు మొబిలిటీ, సరళత్వం, కలిసి ఉండడం అనే మా ప్రత్యేక మైన తత్వశాస్త్రం అని, భారత దేశ మొట్ట మొదటి ఎలక్ట్రిక్ ఆర్ వీ అయిన కియా కారెన్స్ క్లావిస్ ఈవీ ఆశ యం, కలిసి ఉండే దేశం కోసం ఆలోచనాత్మకంగా నిర్మించబడిందని చెప్పారు.

శామ్‌సంగ్ ఇండియా ఎం9, ఎం8, ఎం7 స్మార్ట్ మానిటర్లపై ప్రారంభ ఆఫర్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, తన నూతన స్మార్ట్ మానిటర్ల శ్రేణిని విడుదల చేసింది. ఈ ఆఫర్ ఈ నెల 7 నుంచి 20 వరకు అందుబాటులో ఉంటుంది. ఇందులో భాగంగా రూ. 3,000 వరకు తక్షణ పొదుపును పొందవచ్చు. ఈ సిరీస్‌లో ఫ్లాగ్‌షిప్ 4కె క్యూడీ-ఓఎల్ఈడీ మానిటర్ ఎం9, తాజా మోడల్ ఎం8, స్మార్ట్ పనితీరుతో మెరుగుపరచిన ఎం7 వేరియంట్లు ఉన్నాయి. వీటన్నింటిలోనూ అధునిక ఏఐ సామర్థ్యాలు ఉండటంతో, వినియోగదారులు ఒకే పరికరంలో వీక్షణ, వర్క్, గేమింగ్ అనుభవాలను సులభంగా ఆస్వాదించవచ్చు.

నిరంతర గాల్వనైజింగ్ లైన్ ను ప్రారంభించిన ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా (ఏఎం/ఎన్ఎస్ఇండియా) గుజరాత్‌లోని హజీరాలోని తన ఫ్లాగ్‌షిప్ ప్లాంట్‌లో కొత్త, అత్యాధునిక నిరంతర గాల్వనైజింగ్ లైన్ (సీజీఎల్)ను ప్రారంభించింది. ఈ పరిణామం ఏఎం/ఎన్ ఇండియాను ఆధునిక సీజీఎల్ లైన్ సామర్థ్యం కలిగిన భారతదేశంలోని ఏకైక కంపెనీగా చేసింది. ఇది అభివృద్ధి చెందుతున్న వాహన వినియోగాలకు అసాధారణ భద్రత, మన్నిక, స్థిరత్వానికి అవసరమైన విధంగా 1180 మెగాపాస్కల్స్ వరకు బలం స్థాయిలతో అడ్వాన్స్‌డ్ హై-స్ట్రెంత్ స్టీల్ ను ఉత్పత్తి చేయగలదని ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దిలీప్ ఊమెన్ తెలిపారు. వికసిత్ భారత్ 2047 దార్శనికత వైపు ముందుకు సాగుతున్నప్పుడు దేశానికి అవసరమైన అత్యుత్తమ ఉత్పత్తులను అందించడానికి తాము కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు.

సిగ్‌ను సమర్పిస్తున్న రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): యూనివర్సల్ మ్యూజిక్ గ్రూప్ తో కలిసి బ్రాండ్ ఫ్లాగ్ షిప్ మ్యూజిక్ ఐపీ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్, రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఒరిజినల్స్ కింద కొత్త శ్రేణితో మళ్లీ వస్తోంది. ఇది మెలోడీ, హిప్ హాప్ ను కలిపే ఒక ప్రత్యేకమైన రూపం. పెహలే జైసీ బాత్ నహీ, హుడీ, మొహబ్బత్, ఇంతిహాన్ వంటి ట్రాక్స్ విజయవంతమైన తరువాత, ప్లాట్ ఫాం ఇప్పుడు ఈ సీజన్లో నిఖిత గాంధీ, డినో జేమ్స్ నటించిన తమ మొదటి ఒరిజినల్ సిగ్ ను విడుదల చేసింది. గత మూడు సంవత్సరాలుగా వివిధ యువ కేంద్రాల్లో అత్యంత ఉత్సాహవంతమైన ఆన్-గ్రౌండ్ అనుభవాలతో ప్రేక్షకులను ఆకర్షించిన తరువాత, రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ దాని రెండవ సీజన్ బూమ్ బాక్స్ ఒరిజినల్స్ తో తిరిగి వచ్చింది. బ్రాండ్ యొక్క లివింగ్ ఇట్ లార్జ్ స్ఫూర్తిని సంబరం చేసుకునే సౌండ్ ట్రాక్. భారతదేశపు సంగీత పరిస్థితిని పునర్నిర్వచించడాన్ని కొనసాగించడానికి శైలుల్ని, వాయిస్ లు, సంస్కృతులను మిశ్రమం చేస్తోంది. జనరేషన్ లార్జ్ ఒరిజినల్ సౌండ్ ను సృష్టిస్తోంది.

విద్యార్థి దశ నుండే సత్ప్రవర్తన కలిగి ఉండాలి

– బందరు డీఎస్పీ సిహెచ్. రాజు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు ఆదేశాల మేరకు బుధవారం మచిలీపట్నం లోని నిర్మలా హైస్కూల్ నందు బందరు డీఎస్పీ సిహెచ్. రాజు శక్తి బృందాలతో కలిసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నేడు సమాజంలో పెరుగుతున్న నేరాల పట్ల ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మన శరీరాన్ని ఎవరైనా తాకితే అది ఏ ఆలోచనతో తాకుతున్నారనే అంశాన్ని తెలుసుకోగలగాలని గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ గూర్చి అవగాహన కల్పించారు. ఫోక్సో. బాల్య వివాహాల చట్టం గురించి పూర్తిగా తెలుసుకోవాలని, ఏదైనా సమస్యలో చిక్కుకున్న వెంటనే పోలీసు వారి సహాయం పొందాలని, సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్న నైట్ కలర్ నేరాల కట్టడిపై ఫోన్ వినియోగించే సమయంలో వ్యక్తిగత సమాచారాన్ని తొందరపాటుగా పోస్ట్ చేయకూడదని, ఎవరైనా ఫోన్ చేసి సమాచారాన్ని అడిగితే తెలియజేయకూడదన్నారు. అలాగే మహిళల భద్రతకు శక్తి యాప్ ఎంతో కీలకమని, ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్లో శక్తి యాప్‌ను తప్పని సరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో యాప్ లోని ఎస్ఓఎస్ బటన్‌ను నొక్కిన వెంటనే సంబంధిత పోలీసులు స్పందించి సహాయం అందిస్తారని, బాలికలు, మహిళలు తమ సమస్యలను నేరుగా పోలీసులకు తెలియజేయ వచ్చన్నారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను వివరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, మహిళలు, పిల్లలపై వేదింపులు లేదా చట్ట వ్యతిరేక సమాచారం తెలిసిన వెంటనే 100 లేదా 112 వంటి అత్యవసర నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని డీఎస్పీ రాజు తెలియజేశారు.

యాదవలను తాకట్టు పెట్టడం దారుణం

విశాలాంధ్ర - గుడివాడ : యాదవుల ద్రోహి అయిన కొడాలి నానికి మాజీ మంత్రి కటారి యాదవలను తాకట్టు పెట్టేల మాట్లాడం దారుణమని కూటమి యాదవ సంఘం నాయకులు తుమ్మలపల్లి సర్పంచ్ సింగాల రాధకృష్ణ, టిడిపి బిసి సంఘం అధ్యక్షులు నెరుసు కాశీ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, జనసేన నాయకుడు కొలుసు రాజా, టిడిపి పట్టణ మహిళా సంఘం కార్యదర్శి గొర్ల శ్రీలక్ష్మిలు అన్నారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని ప్రజావేదికలోని టిడిపి కార్యాలయంలో కూటమి యాదవ సంఘల నాయకులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గుడివాడ పురపాలక సంఘానికి కటారి సత్యనారాయణ పేరు పెట్టి ఎమ్మెల్యే రాము నిబద్ధత నిరూపించుకున్నారన్నారు. పేర్ని నాని సూచనలతోనే ఉప్పాల హారిక గుడివాడలో రాజకీయ వివాదం సృష్టించారన్నారు. వైసీపీ సభకు వేరే మార్గంలో వెళ్లాలని అక్కడ ఉన్న మాలో కొందరు హారిక దంపతులకు సూచిన మాట వినకుండ కారుతో ఢీ కొట్టే ప్రయత్నం చేశారన్నారు. గుడివాడలో అనేకమంది బీసీలపై దాడులు జరిగినప్పుడు కటారి ఎక్కడికి వెళ్లిపోయాడు, ఎందుకు స్పందించలేదన్నారు. నేడు కొడాలికి మద్దతు తెలపడం పైగా యాదవులు మొత్తం కొడాలి అండగా ఉంటారని కటారి ఈశ్వర్‌కుమార్ చెప్పాడం హాస్యస్పదంగా ఉందన్నారు. పార్థసారధి మంత్రి కాకుండా అడ్డుకున్న వ్యక్తి కొడాలి నాని కాదన్నారు. యాదవ సంఘంలో కటారి భాగస్వామ్యం మాత్రమే అనే విషయం గుర్తు పెట్టుకోవలని చూచించారు. ఈ సమావేశంలో యాదవ సంఘల నాయకులు పెద్ది బోయిన శ్యామలరాజు, జోగా బాలకృష్ణ, లోయ విజయ్, గోరిపర్తి సుబ్బారావు, అంగడాల శ్రీనివాస్, కాటూరి శివాజీ, మీగడ ప్రేమ్ కుమార్, తోట వెంకటేశ్వరరావు, కొలుసు సతీష్, గోరిపర్తి ప్రసాదు, జొన్నలగడ్డ రాజ్యలక్ష్మి, సీతయ్య, నేరుసు నాగరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

పొట్లూరి భాస్కరరావుకు ఎమ్మెల్యే నివాళులు

విశాలాంధ్ర - గుడివాడ : ఎన్టీఆర్ స్టేడియం నిర్మాణం నుండి ఫౌండర్‌గా స్టేడియం అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించిన పొట్లూరి భాస్కరరావు కృషిని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకుని స్టేడియం మరింత అభివృద్ధి చెందేల చూడలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఇటీవల మృతి చెందిన పొట్లూరి భాస్కరరావుకు స్టేడియం కమిటి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాపం సభకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొని అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు ర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ స్టేడియం నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన భాస్కరరావు అశయాలను నిలబెట్టలంటే క్రీడాలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్తా కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, కమిటి సభ్యులు మాగంటి వీరబద్రరావు, కొంగటి అంజనేయులు, పిన్నమనేని సాంబశివరావు, భాస్కరరావు కుమారుడు పొట్లూరి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టిడిపి ఇంటింటికి సుపరిపాలన



విశాలాంధ్ర - గుడివాడ : కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాక పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం పట్టణంలోని 6,7 వార్డుల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఏడాది కూటమి పాలనలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, ఆరు లక్షల మందికి ఉద్యోగాలొచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు, తెలుగు యువత, తెలుగు మహిళ, పార్టీ అనుబంధం విభాగాల నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడా! నయవంచకుడా?

చీటీల పేరుతో కోట్లాది రూపాయలు బాధితులకు కుచ్చు టోపి

విశాలాంధ్ర - ఘంటసాల: కోట్లాది రూపాయల చీటీల పేరుతో స్వాహా చేసి సస్పెండ్ ఉపాధ్యాయుడిని విద్యాశాఖ అధికారుల అండదండలతో విధుల్లోకి తీసుకోవడం బాధితులు అసహనం చెందుతున్నారు. బుధవారం మండల కేంద్రమైన ఘంటసాలలో జరిగిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడుతూ గత సం" మార్చిలో జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెరా సుల్తానా ఘంటసాలలో ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న గద్దె శ్రీనివాసరావును విధుల నుండి బహిష్కరించారు. సంవత్సరం పాటు కనిపించకుండా వెళ్లిన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావును విధుల్లోకి తీసుకోవడం పట్ల బాధితులు విద్యాశాఖ పై పూర్తి అవనమ్మకం ఏర్పడిందని ఆవేదన చెందారు. రూ.9 కోట్లు వందలాదిమందికి నగదు ఇవ్వాల్సి ఉండగా వాటిపై విద్యాశాఖకు ఫిర్యాదు చేయగా, వారిని విధుల నుండి బహిష్కరించడం జరిగిందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు దృష్టికి తీసుకువెళ్లా మని, తక్షణమే ఉపాధ్యాయుడు గద్దె శ్రీనివాసరావును శాశ్వతంగా విధుల నుంచి బహిష్కరించాలని బాధితులు కోరారు . బాధితులు డబ్బులు అడగడానికి వెళ్తే ఉపాధ్యాయుడు భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు దోనేపూడి అహోబల రావు, పోతన వెంకటేశ్వరరావు, వేమూరి వెంకటేశ్వరరావు, తలసిల రంగారావు, గోరిపర్తి రాజేష్, కే.కేశవ పాల్గొన్నారు.

రూ.1,00,116లు విరాళం

విశాలాంధ్ర-పెదకాకాని: నెల్లూరు వాసులు తేజ కౌషిక్ బుధవారం దేవస్థాన నిత్య అన్నదాన పథకము నకు రూ.1,00,116లు విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిష నర్, కార్యనిర్వహణాధికారి గోగి నేని లీలాకుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకము నకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహక రించవలసిందిగా ఉప కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేశారు. దాతలకు ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేషవస్త్రం తో సత్కరించి, చిత్రపటం, స్వామి వారి దివ్య ప్రసాదం అందజేసినట్లు తెలిపారు.

సుపరిపాలనపై ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: కూటమి ప్రభుత్వ ఏడాది పాలన, అభివృద్ధి పనులపై నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. పట్టణంలోని 2, 3 వార్డుల్లో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యరపతినేని తనయుడు నిఖిల్, టీడీపీ నేతలు డా. వున్నం నాగమల్లిఖార్జునరావు, మార్కెట్ యార్డు చైర్మన్ తురక వీరాస్వామి, పిఏసిఎస్ అధ్యక్షులు వడ్డవల్లి సర్వేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ పథకాలు అందాయా లేదా అని వివరాలు అడుగుతూ ముందుకు నేతలు ముందుకు సాగారు. కార్యక్రమంలో భాగంగా ఆయా వార్డుల్లో ప్రస్తుత సమస్యలను అడిగి తెలుసుకుంటూ స్థానిక నాయకుల సమన్వయంతో ఎమ్మెల్యే యరపతినేని దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వడ్డవల్లి సాంబశివరావు, లెక్కల వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, జనసేన పార్టీ నేత దూదేకుల ఖాసిం సైదా, మహిళా నేతలు పాల్గొన్నారు.

కూటమి పాలనలో రైతులకు నిరసన తెలిపే హక్కు లేదా?

– డాక్టర్ చింతలపూడి అశోక్

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : కూటమి పాలనలో రైతులు పంటకు గిట్టుబాటు ధర కోసం నిరసన చేసే హక్కు లేకపో వడం అత్యంత బాధాకరమని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. పొగాకుకు గిట్టుబాటు ధర లేదంటూ గామాలపాడు వద్ద రాష్ట్ర రహదారిపై బుధవారం పంటతో నిరసన చేస్తున్న రైతులపై పోలీసుల దురుసు ప్రవర్తన ఆక్షేపనీయమన్నారు. కనీస గిట్టుబాటు ధర రాకుంటే రవాణా చార్జీలు రావు మహాప్రభో అంటూ గిట్టుబాటు ధర కోసం రైతులు గగ్గోలు పెడుతుంటే కూటమి పాలకులు పట్టించుకోవడం మరిచారని డాక్టర్ అశోక్ కుమార్ ఆరోపించారు. గామాలపాడు ఎఫ్‌సీఐ గోడౌన్ వద్ద రైతులు నిరసనతో తమ సమస్యను ప్రభుత్వానికి తెలిపే ప్రయత్నాన్ని దాచేపల్లి సీఐ భాస్కరరావు అడ్డుకునే భాగంలో రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ మంత్రి స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, రైతులపై దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఎన్ఎస్‌యూఐలో విద్యార్థులు చేరిక

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఏపీసీసీ అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు షేక్ మస్తాన్ వలి, లింగంశెట్టి ఈశ్వరరావు నేతృత్వంలో గుంటూరు జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు షేక్ కరీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో నగరంలో ఉన్న వివిధ కళాశాలల విద్యార్థులు ఎన్ఎస్ యూఐలో చేరారు. నూతనంగా చేరిన విద్యార్థులకు ఎన్ఎస్‌యూఐ కండువా కప్పి సంఘంలోకి జిల్లా అధ్యక్షులు కరీం ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ స్ఫూర్తితో ఎన్ఎస్‌యూఐను మరింత బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తామన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేంత వరకు పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదన్, తిరుమల రావు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు పంటల బీమా నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: రైతులు పంటల బీమా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి కృష్ణయ్య తెలియజేశారు. మండల పరిధిలోని చిన్నమెక్కిన, లింగంగుంట్ల గ్రామాలలో బుధవారం ఆయా సచివాలయం కార్యాలయం వద్ద రైతులకు పంటలు బీమా, అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రైతులు పంట బీమా నమో చేసుకున్నట్లయితే రైతులకు మేలు జరుగుతుందని వివరించారు. ప్రభుత్వం గుర్తించిన విత్తనాలని కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించా లని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలలో భారీగా చోరీలు

విశాలాంధ్ర-మాచర్ల : జగనన్న కాలనీ లలో రాత్రి సమయాలలో చోరీకి పాల్ప డుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవా లని హౌసింగ్ ఏఈ సాతులూరి మరియ దాసు బుధవారం తహశీల్దార్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఏఈ మరియదాసు మాట్లాడుతూ పట్టణంలో 21 లేఔట్స్ ఉన్నాయని, వాటిలో 4180 మంది లబ్ధిదారులు ఉన్నట్లు తెలిపారు. గృహ నిర్మాణాల కోసం లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఇనుము, సిమెంటు వంటి వాటితో పాటు మోటార్లకు బిగించిన కేబుల్, విద్యుత్ స్తంభాలకు మధ్యలో ఉన్న వైర్లను చోరీకి పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల 2 కిలోమీటర్ల పాటు కరెంటు పోల్స్‌కు మధ్య ఉన్న సుమారు రూ.15 లక్షల విలువైన కరెంటు వైర్లను కట్ చేసుకుపోయారన్నారు. దీంతో గృహ నిర్మాణాలకు ముందుకు వచ్చిన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విషయంపై అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం-దేశం కోసం కార్యక్రమంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-మాచర్ల : మధ్యవర్తిత్వం-దేశం కోసం కార్యక్రమంలో భాగంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాస కళ్యాణం ఆధ్వర్యంలో బుధ వారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులను సులువుతరంగా పరిష్కరించుకోవచ్చన్నారు.కార్యక్రమంలో టౌన్ సీఐ పచ్చిపాల ప్రభాకర్‌రావు, ప్రభుత్వ న్యాయవాది జి.వెంకటేశ్వర్లు, గౌస్ బాషా, వై.రమేష్ బాబు, జి.శ్రీనివాసరావు, గట్ల సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

విశాలాంధ్ర-రెంటచింతల : విద్యపై ప్రతిఒక్కరూ శ్రద్ధ చూపా లని, విద్యతోనే ఉన్నత శిఖరాలు సాధించవచ్చునని పరాశక్తి సిమెంటు ఫ్యాక్టరీ ఉపాధ్యక్షుడు ఎంఎస్ఎన్ రాజు కోరారు. బుధవారం మండలంలోని జెట్టి పాలెం, గోలి, పశర్లపాడు, మల్లవరం ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 560 మంది బాలబాలికలకు సుమారు రూ.1.20 లక్షల విలువ కలిగిన పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, ఆట వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో పరాశక్తి అధికా రులు జనరల్ మేనేజర్ ఎం.రామకృష్ణ రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.మల్లిఖార్జునరావు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాలను సందర్శన

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చిలకలూరిపేట పట్టణంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠ శాల పోలిరెడ్డి పాలెంలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యా లను పరిశీలించడానికి జిల్లా విద్యా శిక్షణ సంస్థ(డైట్)లెక్చరర్ అంబటి చెన్నకేశవరావు బుధవారం సందర్శించారు. ఉదయం ప్రార్థన సమయానికి విచ్చేసి అసెంబ్లీ నిర్వహణ అంశాలను పరిశీలించారు తదనంతరం విద్యార్థుల నమోదు హాజరు, తరగతి వారీగా విద్యార్థులకు నిర్వహిస్తున్న పాఠశాల సంసిద్ధత. కార్యక్రమాల నిర్వహణ తీరు ను పరిశీలించడం జరిగింది. ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా చదవడం రాయడం ఉచ్చరణ దోషాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. చతుర్విధ ప్రక్రియలు పూర్తిస్థాయిలో చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు వర్క్ బుక్కులు ఎప్పటికప్పుడు సిలబస్ వారిగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం పి శైలజ. ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, కె అరుణ. జి ఆదిలక్ష్మి, సిహెచ్ నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కాకాని శివయ్య సన్నిధిలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి సన్నిధిలో బుధవారం నుంచి శుక్రవారం వరకు నిర్వహించు పవిత్రోత్సవములు బుధవారం ఉదయం శైవాగమ ఆగమమునుసరించి ఆలయ స్థానా చార్యులు, ప్రధాన అర్చక, అర్చకస్వాములు, వేదపండితుల పర్యవేక్షణలో శాస్త్రోక్తముగా ప్రారంభించినట్లు ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఈ పవిత్రోత్సవముల ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకుమార్, స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చక పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు, ఉపప్రధాన అర్చకులు, అర్చకస్వాములు, వేదపండితులు, దాతలు తెనాలి వాసులు నేలవెల్లి కోటేశ్వర, కర్నే శివ సందీప్, శిరీష, రెడ్డి నవీన్‌కుమార్, విజయలక్ష్మి, నేలివెల్లి నాగప్రత్యూష, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. పవిత్రోత్సవాలలో భాగంగా మొదటి రోజు బుధవారం పవిత్రములు గల వెదురుపేటికలతో ఆలయ యజ్ఞశాల ప్రదక్షిణ పూర్వకముగ యగాశాలా ప్రవేశము శివానుజ్ఞ శ్రీ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య పూజ, ప్రాశన, రక్షాసూత్రపూజ, ధారణ, ఋత్విగ్వరణ, దీక్షాధారణ, అఖండ దీపస్థాపన, యాగేశ్వర కుంభస్థాపన, పూజ, వాస్తు కుంభస్థాపన, పూజ, వాస్తు శాంతి హోమము, బలి పర్యాగ్నికరణ, బలిహరణ తీర్థప్రసాద వినియోగము జరిగి ంది. సాయంత్రం 5.30 గంటల నుంచి మంగళవాయిద్యం, చతుర్వేద పారాయణలు, గోపూజ అనుజ్ఞ, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యం, వాస్తుశాంతి, వాస్తుపర్యగ్నీకరణ, హారతి విభూతి, కుంకుమ ప్రసాద వితరణ జరిగినట్లు ఆలయ ఉపకమిషనరు తెలిపారు.

విద్యాభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర-పెదనందిపాడు : ది పెదనందిపాడు ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీకి పీఏఎస్ కళాశాల పూర్వ విద్యార్థి నన్నపనేని బ్రహ్మం బుధవారం రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.